



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 19 సంచిక : 85 | 10-06-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



# మహిళా సాధికారతకు మరో అడుగు

- మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ
- ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు పెద్దపీట
- వారిని కోటీశ్వరులను చేసే పనిలో వెనకడుగు లేదు
- మహిళల స్ఫూర్తితోనే తమ ప్రజాపాలన సాగుతోంది
- వారి దెబ్బకే కొందరు ఫాంహౌజ్‌కు పరిమితం అయ్యారు
- కెసిఆర్ హయాంలో మంత్రి పదవులు కూడా ఇవ్వలేదు
- బిజెపి కనీసం మహిళకు అధ్యక్ష పదవి ఇవ్వలేదు
- పరేడ్ గ్రౌండ్స్ సభలో సిఎం రేవంత్ రెడ్డి

7 లో..

మహిళా సాధికారతకు తమ సర్కార్ మరో కీలక అడుగు వేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. మహిళా శక్తి పథకం కింద 553 బస్సులు పంపిణీ చేశామని వ్యాఖ్యానించారు. మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బస్సులను సీఎం ప్రారంభించి ప్రసంగించారు. దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించింది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బీజేపీ అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు.




## హెచ్1 బి వీసాపై ట్రంప్‌కు షాక్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు షాక్ తగిలింది. హెచ్1బీ వీసాల కోసం ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించిన లక్ష డాలర్ల సుమారు రూ. 85 లక్షలకు పైగా భారీ ఫీజును అమెరికా ఫెడరల్ న్యాయస్థానం కొట్టేసింది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం పూర్తిగా చట్ట విరుద్ధమని బోస్టన్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి లియో సొరొకిన్ సోమవారం తీర్పు వెలువరించారు.

2



# అప్పుల ఊబిలోనూ ఆగని సంక్షేమ విప్లవం

- పన్నులు పెంచలేదు..అప్పులు తీరుస్తూనే ఇందిరమ్మ రాజ్యం నడిపిస్తున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రూ. 8 లక్షల కోట్ల అప్పుల ఊబిలో నెట్టినా.. వెనకడుగు వేయని ప్రజా ప్రభుత్వం
- కరెంట్ పోకుండా 18,546 మెగావాట్ల రికార్డు డిమాండ్ అధిగమించాం
- త్వరలోనే కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల ఇందిరమ్మ కుటుంబ భీమా
- హరీష్ రావు, ప్రతిపక్ష పార్టీల విష ప్రచారాలను తిప్పికొట్టండి
- భువనగిరిలో రూ. 11 కోట్ల విద్యుత్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

వివరాలు 2 లో..

గత పాలకుల చేతకానితనం, విచ్చలవిడి దోపిడీ వల్ల తెలంగాణ ఇవాళ రూ. 8 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయింది. ఏటా రూ. 76,000 కోట్లు కేవలం అసలు, వడ్డీలు కట్టడానికే మా ఆర్థిక శాఖ చెమటోడ్చాల్సి వస్తోంది. ఇంతటి భయానక ఆర్థిక సంక్షోభంలోనూ.. పేదవాడి కడుపు కొట్టకుండా, ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ ఇందిరమ్మ రాజ్యాన్ని నడిపిస్తున్నాం" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఉరుము లాంటి ప్రకటన చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం ?భువనగిరి సర్కిల్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ప్రతిపక్షాల ముక్కుపిండేలా వాస్తవాలను కళ్లముందుంచారు. రోజుకో అబద్ధం వండుతూ, కట్టుకథలతో విషప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. నాడు పాదయాత్రలో రేవంత్ రెడ్డి, తాను ఇచ్చిన ప్రతి గ్యారెంటీని అధికారంలోకి రాగానే జీవోలుగా మార్చి అమలు చేస్తున్నామని సగర్వంగా ప్రకటించారు.

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం




## కాంగోను వణికిస్తున్న ఎబోలా

### ఇప్పటికే 101 మంది మృత్యువాత

మధ్య ఆఫ్రికా దేశం కాంగోలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ఈ వైరస్ కారణంగా ఇక్కడ ఇప్పటివరకు 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం ఆందోళనను రేకెత్తిస్తోంది. ఈ మేరకు కాంగో ఆరోగ్య అధికారులు ఓ ప్రకటనను విడుదల చేశారు. ఆ ప్రకటన ప్రకారం.. కాంగోలో ఇప్పటివరకు 550కి పైగా ఎబోలా కేసులు నిర్ధరణ అయ్యాయి. వారిలో 101 మంది ప్రాణాలు కోల్పోగా.. 19 మంది కోలుకున్నారు. మరో 309 మంది ఎబోలా అనుమానితులు ఐసోలేషన్‌లో ఉన్నారు. ఆదివారం ఒక్కరోజే ఇటురి, నార్త్ కివులలో 35 కొత్త కేసులు నమోదవగా, మరో 10 మంది మృత్యువాత పడ్డారు.

2



## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

వార్త 2లో

## దుబాయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### తెలంగాణకు చెందిన ముగ్గురు కార్మికుల దుర్మరణం

హైదరాబాద్

:దుబాయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మినీ బస్సు, ట్రక్కు ఢీ కొన్న ఘటనలో తెలంగాణకు చెందిన ముగ్గురు కార్మికులతో పాటు మరో నలుగురు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే..దుబాయ్‌లోని అత్యంత రద్దీగా ఉండే ఎమిరేట్స్ రోడ్డుపై సోమవారం వేగంగా వస్తున్న మినీబస్సు ట్రక్కును ఢీకొనడంతో ఏడుగురు మృతి చెందగా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను పోలీసులు హాస్పిటల్‌కు తరలించారు. మృతులను జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి మండలానికి చెందిన అబ్దుల్ రఫీక్, కొడిమ్యాల మండలానికి చెందిన సయ్యద్ సలీం, మల్యాల మండలానికి చెందిన గజుల తిరుపతిగా గుర్తించారు. గాయపడిన వారిలో హైదరాబాద్ నగరానికి చెందిన మహమ్మద్ సయీద్ కూడా ఉన్నాడు. వీరందరూ షార్జా కేంద్రంగా పని చేస్తున్న అల్యూమినియం గ్లాస్, డోర్ ఫ్రేమ్ పరిశ్రమలో పనిచేస్తున్నారు. బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా వ్యవహరించడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న భారత కాన్సులేట్ అధికారులు బాధితులను పరామర్శించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## వీణా విజయన్‌కు ఇడి నోటీసులు

2

## గచ్చిబౌలి చోరీ కేసులో పురోగతి

### నేపాలీ దంపతులు అరెస్ట్

### భారీగా బంగారు ఆభరణాలు స్వాధీనం

హైదరాబాద్,

గచ్చిబౌలి చోరీ కేసులో నేపాలీ దంపతులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తర్‌ప్రదేశ్–నేపాల్ సరిహద్దు వద్ద ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి భారీగా బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలిలోని హిల్ రిడ్జ్ విల్లాలో నివాసం ఉంటున్న పారిశ్రామికవేత్త ప్రకాశ్ ఇంట్లో నెల రోజుల క్రితమే నేపాలీ దంపతులు కమలా షాహీ, విమల్ షాహీ పనికి చేరారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో కోట్లు విలువ చేసే బంగారు ఆభరణాలతో దంపతులు పరారయ్యారు. కొద్దిరోజుల క్రితం ముంబై వెళ్లిన పారిశ్రామికవేత్త కుటుంబం ఆదివారం తిరిగి వచ్చింది. ఇంట్లో నేపాలీ దంపతులు కనిపించకపోవడంతో వెళ్లిపోయారని మొదట భావించారు. అయితే, లాకర్‌లో ఉన్న బంగారం మొత్తం చోరీకి గురైనట్లు గుర్తించిన యజమాని.. గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# హెచ్1 బి వీసాపై ట్రంప్‌కు షాక్

## లక్ష డాలర్ల ఫీజుపై కోర్టు కొట్టివేత

**వాషింగ్టన్, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు షాక్ తగిలింది. హెచ్1బీ వీసాల కోసం ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించిన లక్ష డాలర్ల సుమారు రూ. 85 లక్షలకు పైగా భారీ ఫీజును అమెరికా ఫెడరల్ న్యాయస్థానం కొట్టేసింది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం పూర్తిగా చట్ట విరుద్ధమని బోస్టన్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి లియో సొరొకిన్ సోమవారం తీర్పు వెలువరించారు. విదేశాల్లో ఉంటూ అమెరికా తాత్కాలిక వలస వీసా హెచ్1బీకి ఎంపికైన వారు ఈ భారీ మొత్తాన్ని చెల్లించాలని గత సెప్టెంబరులో ట్రంప్ ప్రభుత్వం నిబంధన తీసుకురాగా.. దీనిని సవాలు చేస్తూ అమెరికాలోని 20 రాష్ట్రాల అటార్నీ జనరల్స్ బోస్టన్ కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన జడ్జి, అమెరికా కాంగ్రెస్ ఆమోదం లేకుండా అధ్యక్షుడు నేరుగా ఇలాంటి పన్నులపై నిర్ణయం తీసుకోలేరని స్పష్టం చేశారు. ఈ భారీ వసూలు పెనాల్టీ కాదని, చట్ట విరుద్ధమైన పన్ను అని ప్రకటిస్తూ ఆ నిబంధన చెల్లదని కొట్టిపారేశారు. కోర్టు తీసుకున్న ఈ నిర్ణయంతో ఐటీ సహా పలు రంగాలకు చెందిన వేలాది మంది విదేశీ నిపుణులకు, ముఖ్యంగా భారతీయ టెక్కీలకు పెద్ద ఊరట లభించింది.

# కాంగోను వణికిస్తున్న ఎబోలా

## ఇప్పటికే 101 మంది మృత్యువాత

**న్యూఢిల్లీ,: , అక్షరకలం ప్రతినిధి**

మధ్య ఆఫ్రికా దేశం కాంగోలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ఈ వైరస్ కారణంగా ఇక్కడ ఇప్పటివరకు 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం ఆందోళనను రేకెత్తిస్తోంది. ఈ మేరకు కాంగో ఆరోగ్య అధికారులు ఓ ప్రకటనను విడుదల చేశారు. ఆ ప్రకటన ప్రకారం.. కాంగోలో ఇప్పటివరకు 550కి పైగా ఎబోలా కేసులు నిర్ధరణ అయ్యాయి. వారిలో 101 మంది ప్రాణాలు కోల్పోగా.. 19 మంది కోలుకున్నారు. మరో 309 మంది ఎబోలా అనుమానితులు ఐసోలేషన్‌లో ఉన్నారు. ఆదివారం ఒక్కరోజే ఇటురి, నార్త్ కిపులలో 35 కొత్త కేసులు నమోదవగా, మరో 10 మంది మృత్యువాత పడ్డారు. ప్రస్తుతం వైరస్ తీవ్రత పెరుగుతోందని, కొన్నిరోజుల తర్వాత తీవ్రత తగ్గే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. వ్యాధి నిర్ధరణ.. వైరస్‌కు సరైన టీకా, చికిత్స లేకపోవడం సవాళ్లుగా మారాయని తెలిపారు. కేసుల సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉండొచ్చని భావిస్తున్నారు. ఈనేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (చఊఉక్ష) హెచ్చరికలు జారీ చేసింది. ప్రాంతీయంగా ఈ వ్యాధి మరింత వ్యాపించే ప్రమాదం ఉందని పేర్కొంది. ఇక, ఉగాండాలో 19 ఎబోలా కేసులు నిర్ధరణ అయ్యాయి. కాగా.. రెండు మరణాలు చోటుచేసుకున్నాయి.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

## మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు

**భువనగిరి, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణలో ధాన్యం కొనుగోలు వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భువనగిరి మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ధాన్యం దిగుబడుల అంచనాలను రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్రానికి సరైన ఇండెంట్ పంపలేకపోయిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం నిర్వహించదని, రాష్ట్రాలు కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రమే రీయింబర్స్‌మెంట్ ఇస్తుందని స్పష్టంచేశారు. దేశవ్యాప్త ధాన్యం సేకరణలో దాదాపు 50 శాతం తెలంగాణ నుంచే జరిగినప్పటికీ కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. రైతుల సమస్యలను పక్కనబెట్టి, వాస్తవాలను దాచిపెడుతూ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ఇదే క్రమంలో పాలమూరు?రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మూసి ప్రక్షాళన ప్రాజెక్టులు సీఎం రేవంత్ రెడ్డికి 'ఏటీఎం'లుగా మారాయని రాంచందర్ రావు సంచలన ఆరోపణలు చేశారు. తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని, కేవలం 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుకే తమ అభ్యంతరమని స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని, అలాగే కాళేశ్వరం అవినీతి అంశంలో కేసీఆర్‌ను కాపాడేందుకే ప్రభుత్వం కాలయాపన చేస్తోందని రాంచందర్ రావు ఆరోపించారు.

# వీణా విజయన్‌కు ఇడి నోటీసులు

## 12న కొచ్చిలో విచారణకు హాజరు కావాలని ఆదేశం

**తిరువనంతపురం అక్షరకలం ప్రతినిధి**

సీఎమ్ఆర్ఎల్-ఎక్సాలాజిక్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్స్ కేసుకు సంబంధించి 'ది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూతురు వీణా విజయన్‌కు సమన్లు జారీ చేసింది. జూన్ 12వ తేదీన శుక్రవారం కొచ్చిలోని ఆఫీస్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. వీణా విజయన్‌తో పాటు 9మందికి ఈడీ సమన్లు జారీ చేసింది. పినరయి విజయన్ కుమార్తె వీణా విజయన్‌కు చెందిన ఐటీ కన్‌స్టలెన్సీ సంస్థ ఎక్సాలాజిక్ సొల్యూషన్స్.. ప్రైవేట్ మైనింగ్ కంపెనీ అయిన సీఎమ్ఆర్ఎల్‌తో ఓ ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం కింద సీఎమ్ఆర్ఎల్ కంపెనీ.. వీణా విజయన్ కంపెనీకి 1.72 కోట్ల రూపాయల నుంచి 2.78 కోట్ల రూపాయల వరకు చెల్లించింది. అయితే, ఎక్సాలాజిక్ సొల్యూషన్స్.. సీఎమ్ఆర్ఎల్ కంపెనీకి ఎలాంటి ఐటీ సేవలు అందించకుండానే ఈ మొత్తాన్ని చెల్లించినట్లు దర్యాప్తులో తేలింది. ముఖ్యమంత్రితో ఉన్న కుటుంబ సంబంధాల వల్లే ఈ అక్రమ చెల్లింపులు జరిగాయని ఆదాయపు పన్ను శాఖ పేర్కొంది. నేపథ్యంలోనే సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ వీణా విజయన్‌పై కంపెనీల చట్టం కింద కేసు నమోదు చేసింది. అంతేకాదు.. ఈ నిధుల మళ్లింపుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీ లాండరింగ్ చట్టంకింద విచారణ చేపట్టింది. ఈ కేసులో ఈడీ విచారణను రద్దు చేయాలని కోరుతూ సీఎంఆర్ఎల్ సంస్థ కేరళం హైకోర్టును ఆశ్రయించింది. మే 26వ తేదీన విచారణ చేపట్టిన న్యాయస్థానం.. సీఎంఆర్ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. కోర్టు తీర్పునిచ్చిన మరుసటి రోజే ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. తిరువనంతపురంలోని విజయన్ అద్దె ఇంటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 10 ప్రాంతాల్లో సోదాలు చేశారు. ఇప్పుడు వీణా విజయన్‌కు నోటీసులు ఇచ్చారు.

# గ్రేట్ నికోబార్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్రం అనుమతి

## మలక్కా జలసంధికి అతిసమీపంలో జీఎన్ఐ ప్రాజెక్టు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

గ్రేట్ నికోబార్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్రం అనుమతులు ఇచ్చింది. రూ.13వేల కోట్లతో పౌర-సైనిక విమానాశ్రయాన్ని నిర్మించనుంది. ఐఎన్ఎస్ బాజ్ వద్ద ఇప్పటికే ఉన్న నావికాదళ విమానాశ్రయాన్ని విస్తరించే ఆలోచనను పక్కనపెట్టింది. పర్యావరణపరంగా వైవిధ్యమైన ద్వీపంలో రూ.81వేల కోట్లతో ప్రకటించిన గ్రేట్ నికోబార్ ఐలాండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఇప్పటికే రాజకీయ దుమారం రేపుతోంది. ఈక్రమంలోనే ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం గమనార్హం. పౌర, సైనిక అవసరాలు తీరేలా గలాథియా బే సమీపంలోని చింగెన్ వద్ద ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించనున్నట్లు తెలుస్తోంది. భౌగోళిక పరిమితుల వల్ల ఇప్పటికే ఉన్న ఐఎన్ఎస్ బాజ్ ఎయిర్‌స్టేషన్ వద్ద రన్‌వేను విస్తరించేందుకు దీర్ఘకాలికంగా ఉన్న ప్రణాళికను పక్కనపెట్టాల్సి వచ్చింది. రానున్న ఐదేళ్లలో దీని నిర్మాణం పూర్తికావొచ్చని సమాచారం. నికోబార్ దీవి మలక్కా జలసంధికి అతిసమీపంలో ఉండటంతో జీఎన్ఐ ప్రాజెక్టు వ్యూహాత్మక ప్రాధాన్యం సంతరించుకుందని రక్షణరంగ వర్గాలు వివరించాయి. జలసంధికి సమీపంలోనే యుద్ధ నౌకలు, వైమానిక సదుపాయాలు ఉండటం నిఘాకు ఎంతో కీలకం కానుందన్నాయి. చైనాకు చెందిన 80 శాతం చమురు, 70 శాతం సహజవాయువు మలక్కా జలసంధి మీదుగా రవాణా అవుతుందని వెల్లడించాయి.రూ.81వేల కోట్ల గ్రేట్ నికోబార్ ఐలాండ్ (ఉఔఎ) డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కింద తలపెట్టిన మౌలిక సదుపాయాల్లో ఎయిర్‌పోర్ట్ ఒకటి. అండమాన్ నికోబార్ ఐలాండ్‌ను ఆర్థిక, వ్యూహాత్మక హబ్‌గా మార్చే లక్ష్యంతో కేంద్రం ఈ ప్రాజెక్ట్‌ను ముందుకుతీసుకువచ్చింది. ఈ ప్రాజెక్టును విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఇది దేశ సహజ, గిరిజన వారసత్వ సంపదకు వ్యతిరేకంగా ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల 160 చదరపు కిలోమీటర్ల మేర లక్షల చెట్లను నరికివేయాల్సి వస్తుందని, ఇది అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న విధ్వంసమని మండిపడ్డారు.

# అప్పుల ఊబిలోనూ ఆగని సంక్షేమ విప్లవం

### పన్నులు పెంచలేదు..అప్పులు తీరుస్తూనే ఇందిరమ్మ రాజ్యం నడిపిస్తున్నాం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### రూ. 8 లక్షల కోట్ల అప్పుల ఊబిలో నెట్టినా.. వెనకడుగు వేయని ప్రజా ప్రభుత్వం

### కరెంట్ పోకుండా 18,546 మెగావాట్ల రికార్డు డిమాండ్ అధిగమించాం

### త్వరలోనే కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల ఇందిరమ్మ కుటుంబ భీమా

### హరీష్ రావు, ప్రతిపక్ష పార్టీల విష ప్రచారాలను తిప్పికొట్టండి

### భువనగిరిలో రూ. 11 కోట్ల విద్యుత్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం









**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

గత పాలకుల చేతకానితనం, విచ్చలవిడి దోపిడీ వల్ల తెలంగాణ ఇవాళ రూ. 8 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయింది. ఏటా రూ. 76,000 కోట్లు కేవలం అసలు, వడ్డీలు కట్టడానికే మా ఆర్థిక శాఖ చెమటోడ్చాల్సి వస్తోంది. ఇంతటి భయానక ఆర్థిక సంక్షోభంలోనూ.. పేదవాడి కడుపు కొట్టకుండా, ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ ఇందిరమ్మ రాజ్యాన్ని నడిపిస్తున్నాం" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఉరుము లాంటి ప్రకటన చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం ?భువనగిరి సర్కిల్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ప్రతిపక్షాల ముక్కుపిండేలా వాస్తవాలను కళ్లముందుంచారు. రోజుకో అబద్ధం వండుతూ, కట్టుకథలతో విషప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలపై ఆయన నిప్పులు చెరిగారు. నాడు పాదయాత్రలో రేవంత్ రెడ్డి, తాను ఇచ్చిన ప్రతి గ్యారెంటీని అధికారంలోకి రాగానే జీవోలుగా మార్చి అమలు చేస్తున్నామని సగర్వంగా ప్రకటించారు.

**డిస్కంలను ముంచిన 'గులాబీ'.. రికార్డులు బద్దలు కొట్టిన 'హస్తం'**

గత పదేళ్ల కాలంలో ఉచిత కరెంట్ పేరుతో బీఆర్ఎస్ ఓట్లు దండుకుందే తప్ప, విద్యుత్ సంస్థలకు పైసా ఇవ్వకుండా అప్పులపాలు చేసిందని భట్టి నిలదీశారు. ? గత పాలకులు పెట్టిన బకాయిలను క్లియర్ చేస్తూ.. రాష్ట్రంలోని 30 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు అయ్యే విద్యుత్ ఖర్చు రూ. 14,000 కోట్లను ఆర్థిక శాఖ ద్వారా ప్రతి నెలా డిస్కంలకు చెల్లిస్తూ ఆదుకుంటున్నాం. "2023-24లో కేవలం 15,000 మెగావాట్ల పీక్ డిమాండ్ వస్తేనే చేతులెత్తేసిన చేతకాని వాళ్లు.. ఇవాళ మాట్లాడుతున్నారు. ఈ 2025-26 ఆర్థిక సంవత్సరంలో 18,546 మెగావాట్ల రికార్డు స్థాయి డిమాండ్ నమోదైనా.. కనురెప్ప పాటు కూడా కరెంట్ పోకుండా నిరంతరాయంగా క్వాలిటీ పవర్ ఇచ్చాం! ఇదీ మా దమ్ము" అని భట్టి సవాల్ విసిరారు. హరీష్ రావు అల్లిన కట్టుకథలను ప్రజలే తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

**రూపాయి పన్ను పెంచలేదు..**

ప్రజలపై నయాపైసా అదనపు పన్ను భారం వేయకుండానే పాత వనరుల నుంచే సంక్షేమ విప్లవాన్ని సృష్టించామని ఆర్థిక మంత్రి లెక్కలతో సహా వివరించారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో పాటు వడ్డీ లేని రుణాల కింద కేవలం రెండున్నరేళ్లలోనే రూ. 67,000 కోట్లు ఇచ్చాం. రాబోయే ఐదేళ్లలో దీన్ని రూ. 1.25 లక్షల కోట్లకు పెంచుతాం. మహిళా సంఘాలే బస్సులు కొని ఆర్టీసీలో తిప్పేలా విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నాం. కోటి 6 లక్షల పేద కుటుంబాలకు ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున రూ. 50-55 విలువైన సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్న ఘనత మాదే. నాడు కేసీఆర్ ఎందుకు ఈ పని చేయలేకపోయారని ప్రశ్నించారు.

**76,000 ఉద్యోగాలు.. డైరెక్ట్ రీయింబర్స్‌మెంట్...**

బీఆర్ఎస్ నాశనం చేసిన టీఎస్‌పీఎస్సీని క్లీన్ చేసి కొద్ది రోజుల్లోనే 76,000 ప్రభుత్వ ఉద్యోగ పత్రాలు ఇచ్చాం. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన రూ. 5,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేస్తున్నాం. ఇకపై దళారీల ప్రమేయం లేకుండా నేరుగా విద్యార్థుల ఖాతాలకే నగదు జమ చేస్తాంమని వెల్లడించారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో గత ప్రభుత్వం పేదలను దారుణంగా వంచించిందని, ఆ సొమ్మంతా వారి ఇళ్లకే పోయిందని భట్టి విమర్శించారు. దానికి భిన్నంగా తాము ఇల్లు లేని ప్రతి పేదవానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. మొదటి విడతలోనే రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని, ఈ ఏడాది ప్రతి నియోజకవర్గానికి అదనంగా మరో 2,000 ఇళ్లను కేటాయిస్తున్నామని హామీ ఇచ్చారు.

**దేశ చరిత్రలోనే మైలురాయి..**

సభ వేదికగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఒక అత్యంత భారీ ప్రకటన చేశారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు కులమతాలతీతంగా ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే రూ. 5 లక్షల భీమా కల్పించేలా 'ఇందిరమ్మ కుటుంబ భీమా' పథకాన్ని త్వరలోనే ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. సీఎం నుంచి మంత్రుల వరకు రోజుకు 18 గంటలు కష్టపడుతుంటే.. ఓర్వలేక ప్రతిపక్షాలు కుళ్లు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. బసవపురం భూ నిర్వాసితుల సమస్యలను ప్రస్తావిస్తూ, వారికి త్వరలోనే పరిహారం అందేలా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

**భువనగిరిలో రూ. 14.05 కోట్లతో విద్యుత్ ప్రగతి శంఖారావం...**

ఈ పర్యటనలో భాగంగా భువనగిరి జిల్లాలో డిప్యూటీ సీఎం పలు విద్యుత్ ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు. రూ. 5.83 కోట్లతో భువనగిరి పట్టణంలో నూతనంగా నిర్మించిన టీజీ ఎస్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. భూదాన్ పోచంపల్లి మండలం వంకమామిడి గ్రామంలో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను రిమోట్ ద్వారా ప్రారంభించారు. దీనివల్ల 1,279 మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. రూ. 2.03 కోట్లతో.. హనుమపురం గ్రామంలో నిర్మించనున్న 'స్టోర్ కాంప్లెక్స్'కు శంకుస్థాపన. రూ. 3.52 కోట్లతో.. వలిగొండ మండలం నర్సాపూర్ గ్రామంలో చేపట్టనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి, తడక వెంకటేశం, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, కలెక్టర్ అనురాగ్ జయంతి తదితరులు పాల్గొన్నారు.

# బాసర గోదావరిలో ముగ్గురి గల్లంతు

## గజ ఈతగాళ్ల సాయంతో మృతదేహాలు వెలికితీత

## మృతులు హైదరాబాద్ వాసులుగా గుర్తింపు

నిర్మల్, నిర్మల్ జిల్లా బాసరలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు గోదావరి నదిలో పుణ్యస్నానం చేస్తూ మంగళవారం గల్లంతయ్యారు. సాయంత్రం వారి మృతదేహాలు బయట పడ్డాయి. ఈ ఘటనతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఘటనపై బాసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్‌లోని కాచిగూడ చప్పల్ బజార్ ప్రాంతానికి చెందిన కుటుంబ సభ్యులు బాసరలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనం కోసం ఇవాళ వచ్చారు. దర్శనానికి ముందు గోదావరి నదిలో పుణ్యస్నానం చేస్తుండగా ముగ్గురు సోదరులు నీటిలో మునిగిపోయారు. మాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ బృందాలు, గజ ఈతగాళ్లతో రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టాయి. కొన్ని గంటల పాటు గాలించాక.. ముగ్గురి మృతదేహాలను వెలికితీశారు గజ ఈతగాళ్లు. మృతులను చెందిన చంద్రశేఖర్ (38), రామచందర్ (36), మల్లేశ్ కుమార్ (31)గా గుర్తించారు. ముగ్గురూ సొంత అన్నదమ్ములేనని అధికారులు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సోదరులు ఒకేసారి మృతిచెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన బాసర, కాచిగూడలో తీవ్ర విషాద ఛాయలు నింపగా, స్థానికులను కూడా కలచివేసింది. గోదావరి నదిలో స్నానాలు చేసే సమయంలో భక్తులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, లోతైన ప్రాంతాలకు వెళ్లవద్దని పోలీసులు సూచించారు.

# మహిళలు ఎదుగుతుంటే ఓర్వలేని బిఆర్ఎస్

## ఫ్రీ బస్సు తీసుకొస్తే కళ్లల్లో నిప్పులు పోసుకున్నారు

## మంత్రి సీతక్క ఘాటు విమర్శలు

**హైదరాబాద్,**

మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని కాంగ్రెస్ సర్కార్ కోరుకుంటే బీఆర్ఎస్ ఏడుస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు. మహిళలు ఎదిగితే బీఆర్ఎస్ ఓర్వలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల కోసం ఫ్రీ బస్ స్కీమ్ తీసుకొస్తే కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని బీఆర్ఎస్ పై ఫైర్ అయ్యారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ప్రభుత్వం మహిళా శక్తి సభ నిర్వహించింది. మంత్రి సీతక్క ఈ సభకు హాజరై ప్రసగించారు. రాష్ట్రంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రూ.61 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని తెలిపారు. రూ.2 వేల కోట్ల వడ్డీ డబ్బులను ప్రభుత్వమే చెల్లింస్తుదని చెప్పారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఉపాధి కల్పిస్తున్నామన్నారు. మూడు వేలకు పైగా మహిళా సంఘాలకు ఐకేపీ సెంటర్లు ఇచ్చామని.. వీటి ద్వారా ఆడబిడ్డలకు గతేడాది రూ.159 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో చదువుకోని 12 లక్షల మంది మహిళలకు చదువు చెప్పిస్తున్నామన్నారు. 60 ఏళ్లు దాటిన మహిళలను కూడా మహిళా సంఘాల్లో చేర్చుతున్నామని తెలిపారు. గ్రామీణ మహిళలు స్వయంగా తయారు చేసే ఉత్పత్తులను ప్రపంచానికి చూపిస్తున్నామని అన్నారు.

# బయోచార్ తో నేల భవిష్యత్తు భద్రం: ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజిరెడ్డి

హైదరాబాద్ అక్షర కలం



పంటల వ్యర్థాలు, అవశేషాలను ఉపయోగించి పైరోలిసిస్ విధానంలో తయారు చేసే బయోచార్, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి అన్నారు. బయోచార్ వినియోగం ద్వారా పంటల దిగుబడి పెరగడమే కాకుండా, కార్బన్ నిల్వ (ఝుతీఎశీఅ ూవనబవర్‌తీ్ఞఅశీఅ) సాధ్యమవుతుందని, ఇది క్లైమేట్-స్మార్ట్ సాగు దిశగా ఒక ముఖ్యమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు. రాజేంద్రనగర్ లోని ఉద్యాన కళాశాలలో ఉన్న పూల పరిశోధన స్థానం లో




బయోచార్ విధానంపై ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి అయిన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హార్టికల్చర్‌లో బయోచార్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నేల సారాన్ని పెంపొందించడం, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, సూక్ష్మజీవుల క్రియాశీలతకు మద్దతు ఇవ్వడం బయోచర్ వాడకంతో ముడిపడి ఉన్నాయని, అలాగే రసాయన ఎరువులపై ఆధారాన్ని తగ్గించడం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో బయోచ్చార్ వాడకం భవిష్యత్తులో ప్రధాన ఆయుధంగా ఉండనుందని తెలిపారు. రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు కలిసి బయోచార్ ఆధారిత సాంకేతికతలను విస్తృతంగా వినియోగించుకోవాలని, యూనివర్సిటీ ఈ దిశగా పరిశోధన, శిక్షణ, అవగాహన కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తుందని డాక్టర్ రాజి రెడ్డి తెలిపారు. తెలంగాణను క్లైమేట్-స్మార్ట్ హార్టికల్చర్ లో ముందంజలో నిలపడం యూనివర్సిటీ లక్ష్యమని, బయోచార్ వంటి ఆవిష్కరణలు రైతులకు శక్తినిస్తాయని, నేలలను సుసంపన్నం చేస్తాయని, భవిష్యత్ తరాలకు పోషక భద్రతను అందిస్తాయని రాజి రెడ్డి పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో బయోచ్చార్ నిపుణులు డాక్టర్ ఆరిఫ్ ఖాన్, రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, పూల పరిశోధన స్థానం హెడ్ డాక్టర్ జ్యోతి, కూరగాయల పరిశోధన సంస్థ అనితకుమారి, కళాశాల అసోసియేట్ డాక్టర్ ప్రశాంత్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు డిమాండ్ -బాలికపై లైంగిక దాడికి పాల్పడిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :



ఖమ్మం రాపర్తినగర్ లో 12 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు,అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రంలు తీవ్రంగా ఖండించారు.బాలికను లైంగిక వేధింపులకు గురి చేసి భవనంపై నుంచి తోసేసి చంపడానికి కుట్రపన్నిన రాక్షసుడిపై చట్ట ప్రకారం ఫోక్సో కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పోలీస్ అధికారులను వారు కోరారు. బాధితురానికి మెరుగైన వైద్య సాయమందించి ప్రాణాలు కాపాడాలని,కుటుంబానికి 25లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.ఇటువంటి అమానుష, అమానవీయ ఘటనలు భవిష్యత్తులో చోటుచేసుకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా రవిచంద్ర, గాంధీ, సీతారాములు, వీరభద్రంలు సూచించారు.

# తైక్వాండో నేషనల్ పార్టిసిపెంట్ విష్ణుశ్రీకి డీఈవో అభినందనలు

అక్షరకలం నల్గొండ




అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో ఇటీవల (నవంబర్ 26 నుండి డిసెంబర్ 02, 2025 వరకు) జరిగిన 69వ నేషనల్ స్కూల్ గేమ్స్ తైక్వాండో గర్ల్స్ అండర్--17 (32 కేజీల విభాగం)లో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న భేతి విష్ణుశ్రీని నల్గొండ జిల్లా విద్యాశాఖాధికారి (ఐజుూ) పి. సుసీందర్ రావు అభినందించారు. ఎస్ జి ఎఫ్ సెక్రటరీ దగ్గుబాటి విమల ఆధ్వర్యంలో విష్ణుశ్రీ జిల్లా విద్యాశాఖాధికారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విష్ణుశ్రీని, ఆమె తల్లిదండ్రులను, అలాగే ఆమెకు శిక్షణ ఇచ్చిన మాస్టర్ రాచకొండ శ్రీనివాస్‌ను డీఈవో సుసీందర్ రావు ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

## ఇండస్ట్రియల్ హబ్‌గా వెలుగొందుతున్న జిల్లా అభివృద్ధిలో మరింత ముందుకు సాగాలి

## రైతులను క్రాప్ డైవర్షన్, ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించాలి

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలి

## -- జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి

## గ్రామీణ ప్రాంతాల యువతులను నర్సింగ్ విద్య వైపు ప్రోత్సహించాలి

## ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య మౌలిక వసతులు కల్పించాలి

## -- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..

జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర కార్మిక, ఎంప్లాయిమెంట్ శాఖ మరియు జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి సూచించారు. తాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, రవాణా, ఆర్ అండ్ బి, పిసిబి, పి ఆర్, విద్యుత్, డి ఆర్ డి ఏ, సంక్షేమ శాఖలు, ఆర్టీసీ, షుగర్ కేన్, పరిశ్రమలు, తదితర రంగాల పురోగతిపై మంగళవారం నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశంలో ఆయా శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, ఇండస్ట్రియల్ హబ్‌గా వేగంగా అభివృద్ధి చెందుతున్న సంగారెడ్డి జిల్లా మరింత పురోగతి సాధించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో రైతులను క్రాప్ డైవర్షన్ వైపు ప్రోత్సహిస్తూ, లాభదాయక పంట అయిన ఆయిల్ పామ్ సాగుపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎలాంటి అక్రమాలు జరగకుండా చూడాలని, రైతులకు యూరియా, డీఏపీ తదితర ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సరైన సాంకేతిక మార్గదర్శకత్వం అందించి ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతోందని, గూడు లేని పేదలకు



సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే జిల్లాలో గతంలో నిర్మించి కేటాయించని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడాలని, తాగునీటి సమస్యలు ఎక్కడా తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాల మేరకు నీటి నిల్వలను నిర్వహించాలని చెప్పారు. జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి అవసరమైన మౌలిక వసతులపై నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించేందుకు సిద్ధంగా ఉందన్నారు. జాతీయ రహదారి--65 పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాల మార్పిడి పనులను వేగవంతం చేయాలని, నిర్మాణ కార్మికుల నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు వారికి అందేలా చూడాలని సూచించారు. జిల్లాలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే దిశగా కార్యాచరణ రూపొందించాలని, అవసరమైన అదనపు బస్సుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు. హాస్పిటళ్లు, హోటళ్లు తదితర సంస్థల్లో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ నిర్వహించి కాలుష్య నియంత్రణ చర్యలను పటిష్టం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సేవలు ప్రత్యక్షంగా చేరడం ముఖ్యమని అన్నారు. తాగునీటి సమస్యలు ఉన్న ప్రాంతాల్లో అవసరమైన బోర్‌వెల్స్ కోసం వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని డయాగ్నస్టిక్ పరికరాలు, డ్రగ్స్, అవసరమైన ఇక్యుమెంట్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, డయాలసిస్ సేవలకు అవసరమైన చోట అదనపు పడకల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో నర్సింగ్ కళాశాలను ఈ నెలాఖరులోగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. నర్సింగ్ వృత్తికి ప్రస్తుతం దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉన్నందున గ్రామీణ ప్రాంతాల యువతులను నర్సింగ్ కోర్సులు అభ్యసించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి 35 కిలోమీటర్ల పరిధిలో ఒక ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అంబులెన్స్ సేవలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన డ్రైవర్ల నియామకాల కోసం ప్రతిపాదనలు పంపాలని సూచించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ పనులను వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరంలోపు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీలు , ఎమ్మెల్సీ, శాసనసభ్యులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ సురేష్ శెట్కర్ రైతు సమస్యలను పార్టీలకతీతంగా పరిష్కరించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రైతులకు న్యాయం చేయాలన్నారు. ఎంపీ రఘునందన్ రావు ప్రజలు మోసపోకుండా ఏ సర్వే నంబర్లు ఏ భూమి ఉందో తెలిసేలా వెబ్సైట్లో పెట్టాలన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీలు రఘునందన్ రావు, సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, సునీతా లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసుల తనిఖీలు:

## - ధన్వాడ ఎస్ఐ వెంకటేష్ గౌడ్ ;

## - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,09)

ధన్వాడ: మత్తు పదార్థాల నిర్మూలనకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా ఈ రోజు ధన్వాడ మండల కేంద్రంలో ఈగల్ ఫోర్స్ టీంతో ప్రత్యేక శిక్షణ పొందిన నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ధన్వాడ ఎస్ఐ వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా బస్ స్టాండ్ పాన్ షాపులు, కిరణం, కొరియర్ తదితర ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలు మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ప్రజలు ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను వినియోగిస్తున్నా, రవాణా చేస్తున్నా లేదా సరఫరా చేస్తున్నా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పీసీ పరమేశ్ , తదితరులు పాల్గొన్నారు.

# కన్మనూరు ఔషధశాల ఫార్మాసిస్ట్ డి. రుక్మిణి మరికల్ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రికి బదిలీ;

## - గ్రామస్తులు ఘనంగా సన్మానించారు ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్ 09)

మరికల్ మండలం కన్మనూరు గ్రామంలోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో ఫార్మాసిస్ట్‌గా పదవీ విభర్తి దాచుకుంటున్న డి. రుక్మిణి ఇటీవలే మరికల్ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రికి బదిలీ అయ్యారు. ఈ సంచలనం తెలుసుకున్న గ్రామస్తులు, స్థానిక ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ ప్రతినిధులు ఆమెకు శుభాకాంక్షలు తెలియచేసి ఘనంగా సన్మానం చేశారు. గ్రామ వీసీ, ఏవిఓ పద్మమ్మ, మంజులాదేవి, భాగ్యలక్ష్మి, సత్యమ్మ తదితరులు కలిసి ఏర్పాటు చేసిన చిన్న విభవ కార్యక్రమంలో రుక్మిణికి పూలమాలలు, సన్మాన పత్రాలు సమర్పించి వారి నాణ్యమైన సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజలు మాట్లాడుతూ, రుక్మిణి కన్మనూరు గ్రామంలోని ఆసుపత్రిలో మందుల సరఫరా, వైద్య సిబ్బంది తో సమన్వయం మరియు ప్రజలకు మందుల సూచనలో విశేష శ్రద్ధ చూపిందని గుర్తుచేశారు. రుక్మిణి తన కృతజ్ఞత వ్యక్తం చేస్తూ, "గ్రామస్థుల భాగస్వామ్యంతో, ముందుగా పనిచేసిన అనుభవం నాకు మరికల్ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఉపయోగపడుతుంది. కొత్త బాధ్యతలు చక్కగా నిర్వర్తించి సేవలో ఉన్నత స్థాయికి తీసుకుపోతాను" అని పేర్కొన్నారు. ఆమెకు స్థానిక ఆరోగ్య అధికారి నుంచి ఉద్యోగ బదిలీ పత్రాలు పంపిణీ చేయబడినట్లు తెలిసింది. రుక్మిణి మరికల్‌లో మరికల్ పిహెచ్సి (్గూఎజ) పక్కన ఉన్న ప్రభుత్వాయుర్వేద ఆసుపత్రిలో మంగళవారం రోజున బాధ్యతలు చేపట్టారు. స్థానిక ప్రజల ఆశావాదం ప్రకారం, ఆమె ప్రవేశంతో ఆయుర్వేద సేవల అమలు, మందుల వ్యవస్థీకరణ మరియు రోగి సూచనల్లో మెరుగుదలలు కనిపించనున్నాయి. పేద, వృద్ధులు మరియు నిరుపేదలకు అందే ఆయుర్వేద చికిత్సల్లో వృద్ధి కోసం గ్రామస్తులు రుక్మిణి తో కలిసి ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మందుల సేకరణ, నివేదికలు నిర్వహణలో ఆమె అనుభవాన్ని వినియోగించాలని సూచించారు. గ్రామ అధికారులూ, ఆరోగ్య విభాగం ప్రతినిధులూ ఇంతకు ముందు చేసిన సేవకి కృతజ్ఞతలు తెలియజేసి, కొత్త కార్యాలయంలో విజయవంతంగా పనిచేయాలని కోరారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాలపై నిఘా !

ఇటీవలి కాలంలో మాదక ద్రవ్యాల పట్టివేత ఆందోళన కలిగిస్తోంది. ఎక్కడికక్క నిత్యం ఎక్కో ఓ చోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఉమమడి తెలుగు రాష్ట్రాల్లో గంజాయి విపరీతంగా సరఫరా అవుతోంది. ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా, డ్రగ్స్ సరఫరా ఆగడం లేదు. చాపకింద నీరులా డ్రగ్స్ రవాణా సాగుతుతోంది. కాలేజీలు, స్కూళ్లు తెరుస్తున్న వేళ ప్రభుత్వాలు అప్పమత్తం కావాలి. మాదక ద్రవ్యాలు చిన్నారులను చిదిమేయకుండా చూడాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలి. ఎవరు ఎవరితో వెళుతున్నారు..ఎక్కడికి అన్నది గుర్తించాలి. మాదక ద్రవ్యాల ముఠాలు విద్యార్థులను లక్ష్యంగా చేసుకని వ్యాపారాలు చేస్తున్నాయి. కఠినంగా వ్యవహరించకపోతే యువత తీవ్ర ప్రమాదంలో పడేలా ఉంది. పిల్లల ప్రవర్తనను, వారు ఎక్కడెక్కడి వెళుతున్నారన్నది తల్లిదండ్రుల నిరతంరం గమనించాలి. వారరు ఎవరి వలలో అయినా పడుతున్నారా అన్నది గుర్తించాలి.

విద్యా సంస్థల్లో అవసరమైతే చెకింగ్స్ పెట్టాలి. ఈ రకంగా పిల్లలపై దుష్ప్రభావం చూపకుండా చేయాలి. మాదక ద్రవ్యాల ముఠాలు ఇప్పటికే ఐటి రంగాన్ని, సినిమా రంగాన్ని కేడా ప్రభావితం చేస్తున్నాయి. డ్రగ్స్ పార్టీలు కలకలం రేపుతున్నాయి. ఫామ్‌హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ వాడకం పెరిగింది. ఇటీవల పలు కేసుల్లో ఇది నిరూపితం అయ్యింది. ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం తక్కువగా ఉంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో భారత్ క్రమేణా కీలక పాత్ర వహిస్తోంది. సహజంగానే ఇది



ఆందోళన కలిగించే అంశం. విశ్వవ్యాప్తంగా ఉత్పత్తి అవుతోన్న హెరాయిన్‌లో 95శాతం థాయిలాండ్, బర్మా, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్ లలోనే ఉత్పత్తి అవుతోంది. ఈ దేశాల మధ్య ఉన్న భారత్‌కు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం కత్తి మీద సాముగా ఉంది. మాదక ద్రవ్యాల అక్రమరవాణాకు భౌగోళికంగా భారత్ అనువుగా ఉంది. దీంతో అంతర్జాతీయ ముఠాలు భారత్‌పై కన్నేసి ఉంచాయి. భారత్ నుంచి విదేశాలకు నిత్యం రాకపోకలు సాగించే ప్రవాసులను పావులుగా వాడుకోవడానికి ఆ మాఫియా ముఠాలు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నాయి. మాదక ద్రవ్యాలన్నింటిలోనూ ఖరీదైన హెరాయిన్‌ను భారతదేశంలో ప్రతి రోజు సగటున 28 లక్షల మంది ఒక టన్ను మేరకు వినియోగిస్తున్నట్టు ఒక సర్వేలో వెల్లడయింది. కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ఈ విషయాన్ని తెలిపింది. దీన్ని బట్టి మాదక ద్రవ్యాల వినియోగం ఎంతగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఒక్క హెరాయిన్ ద్వారా భారత్‌లోకి ప్రతి సంవత్సరం 1.44 లక్షల కోట్ల రూపాయల సొమ్ము మనీలాండరింగ్ ద్వారా వస్తుందని కూడా కేంద్రప్రభుత్వ అధ్వర్యంలోని జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ సంస్థ అంచనా వేసింది. ఆరంభంలోనే ఈ అక్రమాన్ని నిర్మూలించడానికి సమగ్ర చర్యలు తీసుకోకపోతే తెలుగు రాష్ట్రాల, పంజాబ్‌కు తేడా లేకుండాపోతుంది. మరీ ముఖ్యంగా స్కూళ్లు, కాలేజీలు లక్ష్యంగా ముఠాలు పనిచేస్తున్నట్లు ఇటీవల గుర్తించారు. పిల్లు మాదక ద్రవ్యాలకు బానిసలైతే వారిని దారిలోకి తీసుకుని రావడం కష్టం. అందువల్ల ఈ ముఠాల మూలాలను కనుగొని వాటిని నిర్మూలించాల్సి ఉంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రవాసులతో పాటుగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రవాసుల ద్వారా వారికే తెలియకుండా మాదక ద్రవ్యాలను విదేశాలకు సరఫరా చేస్తున్నట్లుగా ఇప్పటి వరకు బహిర్గతమైన కేసుల ద్వారా తెలుస్తోంది. గల్ఫ్ దేశాల్లో మాదక ద్రవ్యాల రవానా, సేవనం పై కఠిన ఆంక్షలు ఉన్నాయి. అక్కడ చాలామంది కఠిన శిక్షలకు గురవుతున్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నేరంపై గల్ఫ్ దేశాలలో ముఖ్యంగా కువైత్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రవాసులు అధిక సంఖ్యలో జైళ్ళలో మగ్గుతున్నారు. కువైత్ కేంద్ర కారాగారంలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై శిక్ష అనుభవిస్తున్న భారతీయ ఖైదీలలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే అత్యధికంగా ఉన్నారు. హెరాయిన్ కంటే స్వల్ప ప్రభావం కలిగిన ఔషధ మందులు, గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డ వారు యు.ఏ.ఇ., ఖతర్ తదితర దేశాలలోని జైళ్ళలో మగ్గుతున్నారు. దురదృష్టవశాత్తు వీరి నేరాల విషయమై స్వదేశంలోని పోలీసులు లోతుగా విచారణ చేయలేకపోతున్నారు. కొన్ని కేసులలో దర్యాప్తునకు సహకరించడానికి కుటుంబ సభ్యులు ముందుకు రావడం లేదు. మరి కొన్ని కేసులలో స్మగ్లింగ్ ముఠాలు గల్ఫ్ జైళ్ళలో మగ్గుతున్న వారి కుటుంబ సభ్యులకు నెలకు కొంత మొత్తం పారితోషికం ఇస్తున్నారు. దీంతో సంబంధిత ఖైదీల కుటుంబాలు కూడా దర్యాప్తునకు సహకరించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. విదేశాలకు అక్రమ రవాణా అటుంచి స్వదేశంలోనూ మాదక ద్రవ్యాల వినియోగం పెరిగిపోతోంది. హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా పలు నగరాలలో యువతీయువకులు మాదక ద్రవ్యాల వ్యసనానికి గురవుతున్నారు. గల్ఫ్‌లో పుట్టిపెరిగిన కొంత మంది పిల్లలను వారి తల్లిదండ్రులు ఉన్నత విద్యాభ్యాసానికై హైదరాబాద్‌కు పంపించడానికి డ్రగ్స్ కారణంగా భయపడుతున్నారు. ఈ క్రమంలో స్కూళ్లు, కాలేజీల్లో నిఘా పెంచాలి. పిల్లలు ఎవరితో వెళుతున్నారో గుర్తించాలి. కాలేజీలు, స్కూళ్ల పరిసరాల్లో సిసి కెమెరాలను పెంచాలి. దీంతో పిల్లల యోగక్షేమాలకు కూడా అవకాశం ఏర్పడుతుంది. దేశంలో యువతను డ్రగ్స్ మహమ్మారి నుంచి కాపడే యత్నం చేయాలి. డ్రగ్స్ రవాణాపై మరింత కఠనంగా వ్యవహరిస్తే తప్ప ఇది సాధ్యం కాదు.

## పిడుగుల ప్రమాదాలపై ముందస్తు హెచ్చరికలు అందించే "దామిని -- లైట్నింగ్ అలర్ట్" యాప్‌ను ప్రజలందరూ తప్పనిసరిగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**



వర్షాకాలంలో పిడుగుల కారణంగా సంభవించే ప్రమాదాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వ భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ రూపొందించిన "దామిని -- లైట్నింగ్ అలర్ట్" మొబైల్ యాప్‌ను ప్రజలందరూ డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోరారు.పిడుగులు పడే అవకాశాన్ని జీపీఎస్ ఆధారంగా ముందుగానే గుర్తించి హెచ్చరికలు అందించడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించడంలో ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.
గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్‌లో ప్లేజాం://జాశ్రీఖఎ.ప్రశీశ్రీవ.ఎశీఎ/రశీతీవ/ఖజాజాం/సమ్ము అశ్రీం?ఱు=ఎశీఎ.శ్రీఅస్త్రప్రవఅఅస్త్ర.ఖజాజా.ఘఎఅఅ "దామిని : లైట్నింగ్ అలర్ట్ "పేరుతో ఈ యాప్ ఉచితంగా అందుబాటులో ఉందని తెలిపారు.
యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత మొబైల్ నంబర్,చిరునామా తదితర వివరాలతో నమోదు చేసుకుని జీపీఎస్ లొకేషన్‌కు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.
అనంతరం వినియోగదరుడు ఉన్న ప్రాంతం చుట్టూ సుమారు 20 నుంచి 40 కిలోమీటర్ల పరిధిలో పిడుగుల పరిస్థితిని యాప్ పర్యవేక్షిస్తూ అవసరమైన హెచ్చరికలను అందిస్తుందని వివరించారు.పిడుగుల ప్రమాద స్థాయిని గుర్తించేందుకు యాప్‌లో రంగుల ఆధారిత హెచ్చరిక వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు.
మీ ప్రాంతంలో సుమారు 7 నిమిషాల్లో పిడుగు పడే అవకాశం ఉంటే ఎరుపు రంగు, 10 నుంచి 15 నిమిషాల్లో పిడుగు పడే అవకాశం ఉంటే పసుపు రంగు, 18 నుంచి 25 నిమిషాల్లో పిడుగు పడే అవకాశం ఉంటే నీలం రంగు ద్వారా యాప్ ముందస్తు హెచ్చరికలు తెలియజేస్తుందని తెలిపారు.ఈ అలర్ట్‌లను గమనించి ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లి పిడుగుల ప్రమాదాల నుంచి తమను తాము రక్షించుకోవచ్చని అన్నారు. చదువుకోలేని వారు కూడా అలర్ట్ సౌండ్ ద్వారా ప్రమాదాన్ని సులభంగా గుర్తించగలరని,పిడుగుల సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై కూడా యాప్ మార్గనిర్దేశం చేస్తుందని వివరించారు.పిడుగులు సంభవించే సమయంలో చెట్ల కింద,విద్యుత్ స్తంభాల సమీపంలో లేదా బహిరంగ మైదానాల్లో ఉండకుండా వెంటనే సురక్షిత భవనాల్లోకి వెళ్లాలని సూచించారు.ప్రజల ప్రాణ రక్షణలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ ప్రతి కుటుంబం తమ మొబైల్ ఫోన్‌లో దామిని యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని, గ్రామాలు,పాఠశాలలు,కళాశాలలు,రైతు వేదికలు మరియు ప్రజా సంస్థల ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు.

## వైభవంగా జగదాంబ సేవాలాల్ దేవాలయ 37వ వార్షికోత్సవం

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



కంది మండలం తునికిల తండా గ్రామంలో జగదాంబ సేవాలాల్ దేవాలయ 37 వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా అమ్మవారికి గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బోనాలు సమర్పించారు. పూజలు భజనలతో గ్రామం మొత్తం మార్మోగిపోయింది. గ్రామంలోని అందరి సహకారంతో ఈ వేడుకలు వైభవంగా నిర్వహించామని గ్రామ సర్పంచ్ కిషన్ నాయక్ తెలిపారు. రామ్ రావు మహారాజ్ బోధనలతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారిందని వారు అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు మహిళలు,యువకులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని పాడిపంటలు పిల్లా పాపలతో గ్రామం తులతూగాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ మున్సిపాలిటీ కి ప్రత్యేక నిధులు కేటాయించండి : నీలం మధు ముదిరాజ్..

**దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపించండి..**

**మంత్రి వివేక్ కు ఘన స్వాగతం పలికి వినతి పత్రం ఇచ్చిన ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు..**

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ ని ప్రత్యేకంగా పరిగణించి నిధులు కేటాయించాలి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.. మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన సమీక్ష సమావేశానికి హాజరైన జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి గారిని ఇస్నాపూర్ చౌరస్తాలో కలసి ఘనస్వాగతం పలికి



నిధులు, పలు సమస్యలపై ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చిన నీలం, ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ పరిధిలో గల 329 కాలనీ, ఇస్నాపూర్ ఇందిరమ్మ కాలనీ లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని ఆ కాలనీలో అంతర్గత రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, కరెంట్ పోల్స్, త్రాగునీరు, ఇంటి నెంబర్లు మరియు కరెంట్ మీటర్లు, వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు, అలాగే నేషనల్ హైవే నుండి లక్డారం– బ్యాతోల్ – రుద్రారం – ఏర్ధనూర్ వరకు రోడ్డు, ఇరు వైపులా ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయాలని మరియు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన 15 కోట్ల నిధుల పనులు ఇప్పటికే ప్రారంభం అయినట్టు మంత్రి కి ఆయన వివరించారు అలాగే మరికొన్ని నిధులు కేటాయించాలని మంత్రిని కోరినట్టు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు నారాయణదాసు, మన్నే రాఘవేందర్, వెంకటేష్ నాయక్, అల్లం గారి నర్సింహారెడ్డి, సంగన్న గారి గోపాల్, మంజలి దస్తగిరి, మణికంఠ, నాయకులు వల్లపు వెంకటేష్, మురళి, మహేష్, అనిల్, ప్రవీణ్, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మర్రి గూడెం లో నూతన విధ్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించిన ఏ ఎం సి చైర్మెన్ బానోత్ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు రాంమహేష్.

**అక్షర కలం / ఇల్లందు**



ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య కృషితో మండలంలోని మర్రి గూడెం లో మంజూరైన 33/11 కేవి నూతన సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విధ్యుత్ అధికారులతో కలిసి మర్రిగూడెం గ్రామం లోని రెవిన్యూ స్థలాన్నిఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ఇల్లందు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల రాంమహేష్ మంగళవారం పరిశీలించారు. మర్రిగూడెంలో శాసనసభ్యులు కోరం కనకయ్య కు లోవోల్టేజ్ సమస్యపై ప్రజలు ఇచ్చిన పిర్యాదులకు స్పందించిన కోరం విద్యుత్ అధికారులతో మాట్లాడి 33/11 కే వి సబ్ స్టేషన్ మంజూరు చేయించారు. మంగళ వారం రాంబాబు, రాము లు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమములో స్థానిక సర్పంచ్ ముక్తి రమేష్, పొలారం గ్రామ పంచాయితి ఉప సర్పంచ్ ధారవత్ చంద్రశేఖర్, విధ్యుత్ అధికారులు తదితరులు ఉన్నారు.

## ముందు పాపను కాపాడుకుందాం.. నేనున్నా!

**– ఖమ్మం ఘోరంపై మంత్రి పొంగులేటి తీవ్ర ఆవేదన**

**– బాధితురాలికి 'నిమ్స్'లో అత్యున్నత వైద్యం.. నిందితుడికి కఠిన శిక్ష తప్పదు**




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

ఖమ్మం : ఖమ్మం నగరంలో బాలికపై జరిగిన అమానుష దాడి, హత్యాయత్నం ఘటనపై తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన ఆ కఠినాత్ముడిని చట్టపరంగా అత్యంత కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు. తల్లంపాడు గ్రామానికి చెందిన రేగళ్ల రమేశ్ కుమార్తెపై జరిగిన ఈ ఘాతుకం తనను తీవ్రంగా కలచివేసిందని, నిందితుడిపై తక్షణమే కఠిన చట్టాల కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు.

**– బాధితులకు పూర్తి అండ..**

విషయం తెలిసిన వెంటనే మంత్రి పొంగులేటి బాధిత బాలిక తండ్రితో, స్థానిక సర్పంచ్‌తో ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. "ముందు మన పాప ప్రాణాలను కాపాడుకుందాం, అధైర్యపడకండి.. నేనున్నా" అని ధైర్యం చెప్పారు. బాలికకు అత్యున్నత వైద్యం అందించడం కోసం తక్షణమే హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పాప వైద్య ఖర్చులన్నింటినీ తానే భరిస్తానని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి పొంగులేటి భరోసానిచ్చారు.

## భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో. రావులపల్లి.రాంప్రసాద్,



**అక్షర కలం / భద్రాచలం**

రాష్ట్రంలోప్రభుత్వంపైప్రజలువిసుగు చెందారనిభవిష్యత్తుఅంతారాష్ట్రంలో గులాబిమయం కానున్నది పార్టీని నిర్మాణపరంగాముందుకుతీసుకుపోయిభవిష్యత్తుకుబాటలువేయాలని
ప్రభుత్వ వైఫల్యాలపై ప్రతి వార్డులో ప్రచారం నిర్వహించి పార్టీ కమిటీలు పటిష్ఠంగానిర్మాణంచేయాలనినియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక హరిత హోటల్ నందుభద్రాచలంమండలపార్టీముఖ్య నాయకులకార్యకర్తలసమావేశంజరిగింది.ఈసమావేశంలోవారుమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయడంలోవిఫలం అయిందని భద్రాచలంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లలో నిజమైన పేదలకున్యాయంచేయాలనినిజమైన పేదలకున్యాయంజరిగేవరకుబిఆర్ఎస్ పోరాడుతుందనిప్రజాసమస్యలపై ప్రతి వార్డులో కమిటీ వేసిపోరాటానికి ముందుకు రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారుఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు మానె రామకృష్ణ,సీనియర్ నాయకులు కోటగిరి.ప్రబోద్ కుమార్, తుమ్మలపల్లి.ధనేశ్వరరావు,ఆకోజు. సునీల్ కుమార్,కొల్లం.జయ ప్రేమ కుమార్,ఉడతా.రమేష్,రేపాక. పూర్ణచంద్రరావు,గోసుల.శ్రీనివాస్, మండల పార్టీనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘన సన్మానం

**మందమర్రి, జూన్ 09 అక్షర కలం:**


బదిలీపై వెళ్తున్న పలువురు ఉన్నతాధికారులను ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ అన్ని విభాగాల అధికారులతో కలిసి ఘనంగా సన్మానించారు. కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ (కేకేఓసి) ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా సేవలందించి, రామగుండం ఏరియాకు జిఎం (సేఫ్టీ)గా పదోన్నతిపై బదిలీ అయిన మల్లయ్య, ఏరియా సీనియర్ పర్సనల్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించి, భూపాలపల్లి ఏరియాకు బదిలీ అయిన వంశీ లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, ఏరియా అభివృద్ధిలో, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో బదిలీపై వెళ్తున్న



అధికారులు అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. వారి నూతన బాధ్యతల్లో కూడా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్, నూతన కేకేఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, కేకే గ్రూప్ ఏజెంట్ ఖదీర్, ఏరియాలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# స్వగ్రామం చేరుకున్న వైభవ్..

ఐపీఎల్ 2026లో సంచలనం సృష్టించిన తర్వాత, వైభవ్ సూర్యవంశీ బీహార్‌లోని తన స్వగ్రామానికి చేరుకున్నాడు. ఈ వార్త తెలియగానే 15 ఏళ్ల ఈ సూపర్‌స్టార్‌ను కలవడానికి జనం గుంపులు గుంపులుగా తరలివచ్చారు. సమస్తిపూర్‌లోని వైభవ్ స్వగ్రామమైన తాజ్‌పూర్‌లో అతనికి ఘన స్వాగతం లభించింది.ఇప్పుడు వైభవ్‌ను కలవడానికి, సెల్ఫీలు తీసుకోవడానికి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తున్నారు. ఇప్పటికే అతని ఇంటి బయట జనం గుమిగూడటం మొదలైంది. వైభవ్ కుటుంబ సభ్యులతో పాటు బంధువులతో అతని ఇల్లు సందడిగా మారితే.. ఇంటి ముందు అభిమానులు, స్థానికులతో కోలాహలంగా మారింది.చుట్టుపక్కల గ్రామాలు, పట్టణాల నుండి ప్రజలు వైభవ్‌ను కలవడానికి వస్తున్నారు. కానీ అందరూ అతనికి దగ్గర కాలేకపోతున్నారు. వైభవ్ కేవలం కొద్దిమందిని మాత్రమే కలుస్తున్నాడు. అతని ఇంటి బయట చిన్న యూట్యూబర్లు, స్థానిక మీడియా ప్రతినిధులు గుంపుగా కనిపిస్తున్నారు. గత ఒకటి రెండు రోజులుగా సూర్యవంశీ కుటుంబం కూడా మీడియాకు దూరంగా ఉంటోంది. ఐపీఎల్‌లో సంచలనం సృష్టించిన తర్వాత వైభవ్ సూర్యవంశీ తాను ఈ టోర్నీలో గెలుచుకున్న పతకాలు, షీల్డులతో స్వగ్రామమైన సమస్తిపూర్‌లోని తన స్వగ్రామమైన తాజ్‌పూర్‌కి తిరిగి వచ్చాడు.స్థానిక క్రికెటర్లు, జిల్లా స్థాయి క్రికెటర్లు కూడా అతన్ని కలిసేందుకు క్యూ కట్టారు.తల్లిదండ్రుల కృషి ఫలితమే వైభవ్వైభవ్ విజయంలో అతని తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించారు. వైభవ్ కేవలం నాలుగేళ్ల వయసులోనే తన తండ్రి సంజు పర్యవేక్షణలో క్రికెట్ శిక్షణ ప్రారంభించాడు. అతని తండ్రి ప్రతిరోజూ తెల్లవారుజామున 4 గంటల బస్సులో వైభవ్‌ను శిక్షణ కోసం పాట్నాకు తీసుకువెళ్లేవారు, అదే సమయంలో అతని తల్లి ఆర్తి సూర్యవంశీ తెల్లవారుజామున 2 గంటలకే నిద్రలేచి అతనికి మధ్యాహ్న భోజనం సిద్ధం చేసేవారు.ఈ యంగ్ ప్లేయర్ ఇంత పిన్నవయసులోనే ప్రపంచ రికార్డులు నెలకోల్పే క్రికెటర్ కావడం వెనుక క్రమశిక్షణ, కఠోర శ్రమ ఉందనే చెప్పాలి. వైభవ్ చాలా చిన్న వయస్సు నుండే తన వయసుకు రెట్టింపు వయసున్న ఆటగాళ్ల వేగవంతమైన బంతులను నిర్భయంగా ఎదుర్కొని భారీ సిక్సర్లు కొట్టాడు. వైభవ్ సూర్యవంశీ అన్నదమ్ములు ముగ్గురు. ముగ్గురు సోదరులలో వైభవ్ మధ్యవాడు. ఐపీఎల్ 2026లో 776 పరుగులు..ఐపీఎల్ 2025 వేలంలో రాజస్థాన్ రాయల్స్ వైభవ్ సూర్యవంశీని రూ.1 కోటి 10 లక్షలకు కొనుగోలు చేసినప్పుడు అతని వయస్సు కేవలం 14 సంవత్సరాలు. ఈ యువ క్రికెటర్ తన తొలి సీజన్‌లోని మూడో మ్యాచ్‌లోనే సెంచరీ చేసి ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు. ఇప్పుడు ఐపీఎల్ 2026లో 16 ఇన్నింగ్స్‌లలో 776 పరుగులు చేసి, ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్న అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా నిలిచాడు.




# రిటైర్మెంట్ ప్రకటించిన కోన శ్రీకర్ భరత్


భారత వికెట్ కీపర్, తెలుగు తేజం కోన శ్రీకర్ భరత్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా గురువారం వెల్లడించాడు. గర్వంతో, కృతజజతా భావంతో ఆటకు వీడ్కోలు పలుకుతున్నట్లు తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. దేశం కోసం ఆడటం తన జీవితంలో లభించిన గొప్ప గౌరవమని తెలిపాడు. 'ఎంతో గర్వంతో, కృతజ్ఞతాభావంతో నేను అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నాను. దేశం తరఫున ఆడటం జీవితంలో నాకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. నా ఈ ప్రయాణంలో ఎంతో పట్టుదల, బలం అవసరమయ్యాయి. కానీ టెస్ట్ క్రికెట్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నా. నా కెరీర్‌కు అండగా నిలిచిన బీసీసీఐ, కోచ్‌లు, మేనేజర్లందరికీ నా ధన్యవాదాలు. అత్యున్నత స్థాయిలో ఆడటానికి గొప్ప వాతావరణాన్ని సృష్టించి, నాకు నిరంతరం మద్దతుగా నిలిచినందుకు మీ అందరికీ స్పెషల్ థ్యాంక్స్. నా సహచర ఆటగాళ్లందరికీ బిగ్ థ్యాంక్స్. మనమందరం కలిసి పంచుకున్న క్షణాలు, సాధించిన విజయాలు నా కెరీర్‌లో ఎంతో సహాయపడ్డాయి. మీరందరూ లేకపోతే నా కలను నిజం చేసుకోవడం, ఇన్నేళ్లపాటు ఈ ఆటను ఆడటం నాకు సాధ్యమయ్యేది కాదు. నా ప్రతిభను నిరూపించుకోవడానికి, గుర్తింపు తెచ్చుకోవడానికి నాకు అవకాశం కల్పించిన నా ఐపీఎల్ అరంగేట్ర కెప్టెన్ విరాట్ కోహ్లీ, టెస్ట్ కెప్టెన్ రోహిత్ శర్మ, నా టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ సార్‌కి ధన్యవాదాలు. భారత్–ఏ జట్టు నుంచి టీమిండియా వరకు ఆయన అందించిన గైడెన్స్ ఎప్పటికీ మరవలేనిది. మీ మద్దతుతోనే నేను భారత టెస్ట్ క్రికెటర్‌ను కాగలిగాను. యువ ఆటగాళ్లకు నా సలహా ఏంటంటే.. పెద్ద కలలు కనండి. వాటిని సాధించడానికి నిరంతరం కష్టపడండి. పట్టుదల, క్రమశిక్షణ, కష్టపడే తత్వం, దృఢ సంకల్పం ఉంటే కలలు ఖచ్చితంగా సాకరమవుతాయి. బీసీసీఐ, టెస్ట్ క్రికెట్‌తో నా ప్రయాణం ముగిసి ఉండవచ్చు. కానీ ఈ ఆటతో నా ప్రయాణం కొనసాగుతూనే ఉంటుంది. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రాణించాలని కలలు కనే తదుపరి తరానికి మార్గదర్శకత్వం. మెంటారింగ్, కోచింగ్ ఇవ్వడం ద్వారా నా వంతుగా క్రికెట్‌కు సేవ చేస్తూనే ఉంటాను.'అని కేఎస్ భరత్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌కు చెందిన 32 ఏళ్ల భరత్ తన కెరీర్‌లో 7 టెస్టులు, 10 ఐపీఎల్ మ్యాచులు ఆడాడు. ఐపీఎల్ 2024 ఛాంపియన్‌గా నిలిచిన కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు.




# వైభవ్‌పై లలిత్ మోదీ ప్రశంసలు!

2026 ఐపీఎల్ ముగిసినా 15ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ గురించి మాత్రం ఇంకా మాట్లాడుకుంటూనే ఉన్నారు. అతడు సృష్టించిన విధ్వంసం అలాంటిది మరి. ఈ సీజన్?లో వైభవ్ అరుదైన రికార్డులు బ్రేక్ చేయడమే కాకుండా కొత్తవి సైతం నెలకొల్పాడు. దీంతో అతడిపై ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వైభవ్ ఇలాగే ఆడితే అతడు బాలీవుడ్, హాలీవుడ్? స్టార్ల కంటే ఎత్తుకు ఎదుగుతాడని అన్నారు. ఈ మేరకు రీసెంట్?గా జాతీయ మీడియా ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. 'వైభవ్ ఆట చూసిన తర్వాత నేను ఈ మాట చెబుతున్నా, అతడు ఓ అద్భుతం! అతను ఇదే క్రమశిక్షణతో కొనసాగితే ప్రపంచంలోనే అత్యంత స్టార్?డమ్ సంపాదిస్తాడు. ఏ హాలీవుడ్ లేదా బాలీవుడ్ స్టార్? కంటే అయినా వైభవ్ ఎంతో ఎత్తుకు ఎదుగుతాడు. ఈ ప్రపంచంలోని మెస్సీ కంటే కూడా అతను గొప్పవాడవుతాడు. అతని బ్యాటింగ్ శైలిని, ఆ కుర్రాడిలో ఉన్న డేరింగ్?చూసిన తర్వాతే పూర్తి నమ్మకంతో నేను ఈ మాట చెబుతున్నాను. ఈ వయసులోనే అంతటి ఆత్మవిశ్వాసం ఉండడం నిజంగా ఓ మ్యాజిక్ !' అని లతిత్ మోదీ అన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ అనేది పూర్తిగా అభిమానుల సొంతం అని లలిత్ అన్నారు. అలాగే సూర్యవంశీ లాంటి అనేకమంది టాలెంటెడ్ ఆటగాళ్లు ఐపీఎల్?తోనే ప్రపంచానికి పరిచయం అయ్యారని చెప్పారు. అంతర్జాతీయ క్రికెట్?లో పాత విధానాలు, ఆలోచనా ?ధోరణిని మార్చేసిన ఘనత ఐపీఎల్?కే దక్కుతుందని అన్నారు. 'ఐపీఎల్ ప్రారంభానికి ముందు టీమ్ఇండియా బెంచ్‌పై 20 మంది ఆటగాళ్లు ఉండేవారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA




# పెద్ది కౌంట్ డౌన్ స్టార్ట్..

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ మూవీ 'పెద్ది' ప్రీ–రిలీజ్ ఈవెంట్ నిన్న రాత్రి ఒక రేంజ్‌లో జరిగింది. సినిమా రిలీజ్‌కు కేవలం 48 గంటల ముందే ఫ్యాన్స్ సందడితో ఆ ప్రాంతమంతా హోరెత్తిపోయింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్, ఏఆర్ రెహమాన్ ఒకే వేదికపై మెరవడంతో సోషల్ మీడియాలో ఈ సినిమా టాప్ ట్రెండింగ్‌లోకి వచ్చేసింది. ఫ్యాన్స్ తాకిడి ఏ స్థాయిలో ఉందంటే.. సెక్యూరిటీని కంట్రోల్ చేయడం పోలీసులకు తలకు మించిన భారమైంది. తమ ఫేవరెట్ స్టార్స్‌ను చూసేందుకు వేరే రాష్ట్రాల నుంచి కూడా అభిమానులు తరలివచ్చారు.



# దురంధర్ సరికొత్త రికార్డులు

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ హీరోగా జియో స్టూడియోస్ నిర్మించిన 'ధురంధర్' ఫ్రాంచైజీ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించిన విషయం తెలిసిందే. ఈ చిత్రం సాధించిన అసాధారణ విజయంపై రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ హర్షం వ్యక్తంచేశారు. జియో స్టూడియోస్ సాధించిన విజయాలను అభినందిస్తూ లేఖ రాశారు. 2024లో 'స్త్రీ 2', 2025లో 'ధురంధర్', 2026లో 'ధురంధర్: ది రివెంజ్' చిత్రాలతో జియో స్టూడియోస్ వరుసగా మూడేళ్లపాటు అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలను అందించి ఒక అరుదైన మైలురాయిని అందుకుంది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో జియో స్టూడియోస్ విడుదల చేసిన స్పై యాక్షన్ థ్రిల్లర్స్ 'ధురంధర్', 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ కలెక్షన్లలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణలో సరికొత్త బెంచ్‌మార్క్‌లను క్రియేట్ చేశాయి' అని లేఖలో పేర్కొన్నారు. ఈ సిరీస్‌లో వచ్చిన మొదటి భాగం,



# క్రైమ్ థ్రిల్లర్‌గా మరీచిక

సంజయ్ అలియాస్ సంజు (విరాజ్ అశ్విన్) ఓ కెఫేని నిర్వహిస్తుంటాడు. అతణ్ని వెంకట లక్ష్మి (అనుపమ పరమేశ్వరన్) ప్రేమిస్తుంది. ఎప్పుడూ అతని కెఫే చుట్టూ తిరుగుతుంటుంది కానీ, తన మనసులోని ప్రేమని మాత్రం వ్యక్తం చేయలేక సతమతమవుతుంది. ఇంతలో వెంకట లక్ష్మికి లండన్ నుంచి వచ్చిన మరీచిక (రెజీనా కసంద్రా) పరిచయమవుతుంది. వెంకటలక్ష్మి కారణంగానే సంజుకి పరిచయం అవుతుంది మరీచిక. ఆ ఇద్దరి మధ్య తక్కువ సమయంలోనే సాన్నిహిత్యం పెరుగుతుంది. ఒకరినొకరు ప్రేమించుకుంటారు. ఊహించని రీతిలో ఆ ఇద్దరి ప్రేమకు వెంకటలక్ష్మి కూడా సాయం చేస్తుంది. కానీ, అంతలోనే సంజుని మరీచిక దారుణంగా చంపేస్తుంది. కళ్లారా ఆ హత్యని చూసిన వెంకటలక్ష్మి పోలీస్‌స్టేషన్‌కి చేరుకుని ఫిర్యాదు చేస్తుంది. అసలింతకీ ప్రేమించిన సంజుని మరీచిక ఎందుకు హత్య చేసింది? అసలు మరీచిక ఎవరు? సంజుపై ఉన్న ప్రేమతో వెంకటలక్ష్మి ఏం చేసింది? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ప్రేమ, ద్రోహం, ప్రతీకారంతో ముడిపడిన కథ ఇది. పేరుకు తగ్గట్టే ఎండమావుల్ని గుర్తు చేస్తుంటాయి ఇందులోని సంఘటనలు, పాత్రలన్నీ! సున్నితమైన ఓ ముక్కోణపు ప్రేమకథలా ప్రారంభమయ్యే సినిమా ఆ తర్వాత అనూహ్యమైన మలుపులతో ఓ క్రైమ్ థ్రిల్లర్‌గా మారిపోతుంది. ప్రధానమైన మూడు పాత్రలూ ఏది నిజం, ఏది అబద్ధం అనే ఉత్కంఠని రేకెత్తిస్తాయి. ఓ థ్రిల్లర్ కథని ప్రేమతో ముడిపెడుతూ రాసుకున్న తీరు ఆసక్తికరంగానే అనిపిస్తుంది. తెరపైన కథ చెప్పే విధానంలో ఎప్పటికప్పుడు మెరుపు వేగంతో మార్పులు చోటు చేసుకుంటాయి. కానీ, ఆ విషయంలో దర్శకుడు పాత పద్ధతుల్నే అనుసరించినట్టు ఈ సినిమా రుజువు చేస్తుంది. ఎ÷–లాష్‌బ్యాక్‌లో వెంకటలక్ష్మి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసేవరకూ కథ ఊపందుకోదు. అప్పటివరకూ సన్నివేశాలు ఎలాంటి అనుభూతిని పంచకుండా అలా సాగుతూనే ఉంటాయి. హాస్యం, ప్రేమకథల్లోని సంఘర్షణ, కెమిస్ట్రీ తెరపై కనిపించవు. విరామ సన్నివేశాల నుంచే సినిమా కాస్త ఆసక్తిని రేకెత్తిస్తుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పాఠశాలల ప్రారంభంలోపే మరమ్మతులు పూర్తి కావాలి

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం

### హాలియాలో విద్యాసంస్థలు, హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం





పాఠశాలల పునః ప్రారంభంలోపే పాఠశాలలు, హాస్టళ్లలో చిన్న చిన్న మరమ్మతులు పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, అనుముల మండలం కేంద్రం హాలియాలో పలు విద్యాసంస్థలను, హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసి సిహెచ్ సి ప్రారంభోత్సవానికి అవసరమైన వైద్య పరికరాలు, సిబ్బంది తదితర విషయాలపై జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ మాతృతో చర్చించారు. వైద్య పరికరాల నిమిత్తం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 65 లక్షల రూపాయల మంజూరు చేసిన విషయాన్ని డాక్టర్ మాతృ కలెక్టర్ కు వివరించారు. సాధ్యమైనంత త్వరగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కేజీబీవీని తనిఖీ చేసి కేజీబీవీలో టాయిలెట్లు, తాగునీటి వసతి వంటివి సిద్ధం చేయాలని, పాఠశాల ప్రారంభం నాటికి చిన్నచిన్న రిపేర్ పనులన్ని పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుశీంద్రరావును ఆదేశించారు. పక్కనే ఉన్న ఎస్సీ, బీసీ బాలికల హాస్టళ్లను కూడా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎస్ సి గర్ల్స్ హాస్టల్లో మరమ్మత్తు పనులు పరిశీలించారు. కాగా హాస్టల్లో నీరు నిలువ ఉండడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను పిలిపించి నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే సోక్ పిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బీసీ బాలికల వసతి గృహంలో ఉన్న సౌకర్యాలు, స్టోర్ రూమ్, డార్మెటరీని తనిఖీ చేశారు. పాఠశాల ప్రారంభమైన వెంటనే విద్యార్థులు హాస్టల్ కు వస్తారని, అందువల్ల పెండింగ్ పనులను పూర్తి చేయాలని, అలాగే అన్ని ప్రభుత్వా హాస్టళ్లలో పాఠశాలల్లో, కలరింగ్ తో పాటు, సున్నం వేయించాలని, టాయిలెట్ బ్లాకులు, తాగునీటి వసతి ఉపయోగం లోకి తీసుకురావాలని సాంఘిక సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ శశికళను ఆదేశించారు. అలాగే జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల తనిఖీ సందర్భంగా పాఠశాల ఆవరణలో చేపట్టిన తాగునీటి ట్యాంకు నిర్మాణం మధ్యలో ఆగిపోగా జిల్లా కలెక్టర్ స్పందించి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ పిలిపించి తక్షణమే వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. డిగ్రీ కళాశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, టీఎస్ ఎంఐడిసి డిప్యూటీ ఇంజనీర్ తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

--- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కు మాల మహానాడు వినతి



అక్షరకలం నల్గొండ

గత ప్రభుత్వం రైల్వే స్టేషన్ పక్కన ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు కేవలం ఓట్ల కోసమే డ్రాలు తీసి, ఎలాంటి మౌలిక వసతులు కల్పించకుండా పేదలను వంచించిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి విమర్శించారు. పేదల పట్ల చూపిన నిర్లక్ష్యానికే ప్రజలు గత ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో స్థానిక శాసనసభ్యులు బి.ఎల్.ఆర్ (జి.ఎల్.ఆర్) చొరవతో సుమారు 7 కోట్ల రూపాయలతో అక్కడ సిసి రోడ్లు, డ్రైనేజీ, కరెంటు, నల్లా కనెక్షన్లు, మొక్కలు నాటడం వంటి మౌలిక సదుపాయాలు కల్పించినందుకు ఎమ్మెల్యేకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా, త్వరలో కేటాయించబోయే ఇండ్లను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగులు, అగ్రవర్ణాల్లోని నిజమైన పేదలకు మాత్రమే అందేలా అధికారులతో నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. ఖచ్చితంగా అర్హులైన నిజమైన పేద ప్రజలకే ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జం సాయి, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

--జనగాం గ్రామ సర్పంచ్ లోడె రఘు గౌడ్



అక్షరకలం చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగాం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో తోల్పునూరి కల్పన,కి 60,000 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు అయ్యింది.ఈ చెక్కును జనగాం గ్రామ సర్పంచ్ లోడె రఘు గౌడ్ లబ్ధిదారునికి అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఆరోగ్య అవసరాల నిమిత్తం ఎంతగానో ఉపయోగపడుతుందని సర్పంచ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రవి,మంచాల ఏసు,గడ్డం మల్లయ్య,శనిగల సైదులు,బొద్రబోయిన రవి,స్వామి,భూషణ్,గ్రామ ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి, హత్యాయత్నం చేసిన గౌస్ ను కఠినంగా శిక్షించాలి : రజక నేతలు జక్కుల లక్ష్మయ్య, రేగళ్ల సీతారాములు,జక్కుల వెంకటరమణ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



. ఖమ్మం నగరంలో గత మూడు రోజుల క్రితం అపార్ట్మెంట్ వాచ్మెన్ కుటుంబానికి చెందిన మైనర్ బాలిక పై లారీ డ్రైవర్ గౌస్ అనే దుర్మార్గుడు లైంగిక దాడి చేసి ముడంతస్తులపై నుంచి కాళ్ళు, వెన్నుముక, పక్కటేముకలు విరిగేలా బాలికను క్రిందకు పడేసి హత్యాయత్నానికి పాల్పడ్డ గౌస్ ను కఠినంగా శిక్షించాలని రజక సంఘం జిల్లా నాయకులు జక్కుల లక్ష్మయ్య, రేగళ్ల సీతారాములు జక్కుల వెంకటరమణ ఒక ప్రకటన లో డిమాండ్ చేసారు. ఆ బాలికకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేసారు. ఆ బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుని ఆ కుటుంబానికి న్యాయం చేయాలని వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని అయన డిమాండ్ చేసారు. ఖమ్మం నగరంలోని అపార్ట్మెంట్లలో వాచ్మెన్ల కు రక్షణ కల్పించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రజకులకు రక్షణ చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి బహుజన్ సమాజ్ పార్టీ ముందు

### బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 09:



ప్రజా సమస్యల పరిష్కారానికి బహుజన్ సమాజ్ పార్టీ ముందుంటుందని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, బూత్ కమిటీలు, సెక్టార్ కమిటీలు ఏర్పాటు జిల్లాలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బహుజన్ సమాజ్ పార్టీ ముందుంటుందన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో త్వరలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి సంతోష్ కుమార్, బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జిలు గోలేటి నారాయణ, గోమాస బ్రహ్మానందం బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ గ్రేడింగ్‌లో చండూరు కరాటే విద్యార్థుల ప్రతిభ!

### ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం: మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కోడి వెంకన్న

అక్షరకలం,చండూరు

జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా (షాటోకన్ స్టైల్) ఆధ్వర్యంలో మంగళవారం చండూరు స్థానిక జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో విద్యార్థులు తమ అద్భుతమైన కరాటే నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కోడి వెంకన్నలు హాజరై మాట్లాడారు. ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా విద్యార్థులకు ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం గ్రాండ్ మాస్టర్ రాపోలు సుదర్శన్‌తో కలిసి అతిథులు, కాంగ్రెస్



పార్టీ నాయకులు ఐతరాజు మల్లేష్, మారగోని ఆంజనేయులు విద్యార్థుల ప్రతిభను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దిన కరాటే శిక్షణ మాస్టర్ కారింగు రవిని ఈ సందర్భంగా వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాస్టర్ కారింగు రవి మాట్లాడుతూ.. తమ వద్ద కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థులు రాబోయే ఆగస్టు నెలలో నిర్వహించబోయే ప్రతిష్టాత్మక 'ఇంటర్నేషనల్ జపాన్ కరాటే టోర్నమెంట్ క్యాంప్'కు ఎంపికయ్యారని ఎంతో ఆనందంతో వెల్లడించారు.

# నేడే 'ఫ్యూచర్ సిటీ అథారిటీ' భవనం ప్రారంభం...

### టెక్నాలజీని, ప్రకృతిని మేళవించి పర్యావరణహితంగా నిర్మాణం

### సోలార్, బయోఫిలిక్ డిజైన్.. బయో డైవర్సిటీని రక్షించేలా ఏర్పాట్లు

### ఫ్యూచర్ సిటీకి గ్రీన్ సింబల్ గా నిలువనున్న బిల్డింగ్




ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ భవనం(ఎఫ్ సీడీఏ)ను సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నేడే ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశారు. ఎఫ్సీడీఏ భవన నిర్మాణంలో పర్యావరణహితమైన 'సస్టైనబుల్ డిజైన్' పద్ధతులను పాటించారు. భవనం పైకప్పు మీద ఫోటో వోల్టాయిక్ షేడ్స్ అమర్చారు. ఇవి సోలార్ పవర్ను ఉత్పత్తి చేయడమే కాకుండా, లోపల సహజమైన చల్లదనాన్ని అందిస్తాయి.గ్రీన్ రూఫ్ గార్డెన్స్, నీటి పునరుద్ధరణ కోసం ప్రత్యేకమైన ఎకో ఎస్టీపీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి రీచార్జీ చేసే విధానం, వ్యర్థ జలాలను శుద్ధి చేసి మొక్కలకు వినియోగించడం లాంటివి పర్యావరణ పరిరక్షణకు అద్దం పడుతున్నాయి. భవనం చుట్టూ ఉండే ల్యాండ్ స్కేపింగ్లో దేశీయ మొక్కలకు ప్రాధాన్యత ఇస్తూ బయోడైవర్సిటీని కాపాడేలా చర్యలు తీసుకున్నారు. ఎయిర్ క్వాలిటీ మెరుగు పరచడానికి బయోఫిలిక్ డిజైన్ ద్వారా లోపలి గదుల్లో కూడా పచ్చదనాన్ని నింపేలా ఏర్పాట్లు చేశారు.నిర్మాణంలో వాడుతున్న గాజు ఫ్యాకేడ్ కేవలం అందం కోసమే కాకుండా, వెలుతురు ఉండడం తోపాటు ఉష్ణోగ్రతను తగ్గించేలా ఉంటుంది. ఇక్కడ ఏర్పాటు చేయనున్న కలెక్షన్ పాండ్ ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా మేలు జరిగేలా ప్లాన్ చేశారు. మొత్తానికి టెక్నాలజీని, ప్రకృతిని మేళవించి నిర్మిస్తున్న ఈ భవనం ఫ్యూచర్ సిటీకి ఒక గ్రీన్ సింబల్ గా నిలువనున్నది.గతంలోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా.. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పారిశ్రామిక పెట్టుబడులు, కీలక ఒప్పందాలన్నీ ఈ ఫ్యూచర్ సిటీ ప్రధాన కార్యాలయం నుంచే జరిగేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నది. ప్రపంచస్థాయి సంస్థలు ఇక్కడికి వచ్చినప్పుడు మన నగరం వైభవం ప్రతిబింబించేలా ఈ భవన నిర్మాణం పూర్తి చేశారు. ఎఫ్సీడీఏ భవనం ఫ్యూచర్ సిటీ విజన్ దిశగా తొలి అడుగులా నిలుస్తుంది. కేవలం కార్యాలయంగా మాత్రమే కాకుండా, ఇది ఒక నాలెడ్జ్ హబ్గా కూడా సేవలందించనుంది. ఐటీ, ఫార్మా, ఇతర రంగాల ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు ఇక్కడ ప్రత్యేకమైన కాన్ఫరెన్స్ హాల్స్ కూడా సిద్ధం చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మహిళా సాధికారతకు మరో అడుగు

**మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ**

**ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు పెద్దపీట**

**వారిని కోటీశ్వరులను చేసే పనిలో వెనకడుగు లేదు**

**మహిళల స్ఫూర్తితోనే తమ ప్రజాపాలన సాగుతోంది**

**వారి దెబ్బకే కొందరు ఫాంహౌజ్‌కు పరిమితం అయ్యారు**

**కెసిఆర్ హయాంలో మంత్రి పదవులు కూడా ఇవ్వలేదు**

**బిజెపి కనీసం మహిళకు అధ్యక్ష పదవి ఇవ్వలేదు**

**పరేడ్ గ్రౌండ్స్ సభలో సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,

మహిళా సాధికారతకు తమ సర్కార్ మరో కీలక అడుగు వేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. మహిళా శక్తి పథకం కింద 553 బస్సులు పంపిణీ చేశామని వ్యాఖ్యానించారు. మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బస్సులను సీఎం ప్రారంభించి ప్రసంగించారు. దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించింది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బీజేపీ అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలోని తొలి ఐదేళ్లలో ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామని ప్రస్తావించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. మహిళా సంఘాల్లో 67 లక్షల మంది ఆడబిడ్డలు ఉన్నారని తెలిపారు. ఆడబిడ్డలతో పెట్టుకుంటే అధికారంలో ఉంటారా? అని ప్రశ్నించారు. తమ అక్కలు పెట్టిన వాతలతోనే కొందరు ఫామ్‌హౌస్‌లో పండుకున్నారని విమర్శించారు. ఉచిత బస్సుతో స్కూళ్లలో ఆడపిల్లల డ్రాపౌట్స్ తగ్గాయని అన్నారు. ఉచిత బస్సు పథకం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కడుపు నిండా విషం పెట్టుకుని ఉచిత బస్సు పథకం ఆపాలని కొంతమంది చూశారని ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టి రోడ్డుపైకి పంపారని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహించారు. 27 వేల స్కూళ్ల నిర్వహణ బాధ్యత కూడా ఆడబిడ్డలకు అప్పగించామని తెలిపారు. మిడ్ డే మీల్ పథకం సరుకులు కూడా మహిళలే సరఫరా చేస్తున్నారని వెల్లడించారు. పెట్రోల్ బంకుల నిర్వహణ అప్పగించడంతో లక్షలు సంపాదిస్తున్నారని చెప్పుకొచ్చారు. రుణాలతో ఆర్థికంగా నిలబెడుతున్నామని తెలిపారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉండాలని మంచి చీరలు ఇస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన చీరలను ఎవరైనా కట్టుకున్నారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డల సంక్షేమానికి అన్నివేళలా కృషిచేస్తామని తెలిపారు. పంట మార్పిడి విషయంలో మహిళలు చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. మన సంస్కృతి, సంప్రదాయల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు గుర్తింపు ఉంటుంది. మహిళలకు ఇవ్వాల్సిన రూ.4వేల కోట్ల సున్నా వడ్డీ నగదును గత ప్రభుత్వం చెల్లించలేదు. మహిళలతో పెట్టుకున్న ఎవరైనా అధికారంలో ఉంటారా? మహిళలతో పెట్టుకున్నందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయింది. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.10,500 కోట్లు చెల్లించాం' అన్నారు. అందరికంటే ముందుంటామని మహిళలు నిరూపిస్తున్నారు. వ్యవసాయానికి ప్రాణవాయువు ఆడబిడ్డలు. ఆడబిడ్డ పుడితే.. మహాలక్ష్మి వచ్చిందని సంతోషపడే సంస్కృతి మనది. మన సంస్కృతి, సంప్రదాయాల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుంది. మహిళలను స్ఫూర్తిగా తీసుకొని మేం పరిపాలన చేస్తున్నాం. అమెరికాలో మహిళలకు ఓటు హక్కు వచ్చేందుకు వందల ఏళ్లు పట్టింది. భారత్‌కు స్వాతంత్య్రం రాగానే మహిళలకు ఓటు హక్కు ఇచ్చిన ఘనత నెహ్రూకే దక్కుతుందని రేవంత్ అన్నారు. స్థానిక ఎన్నికల్లో మహిళలకు రాజీవ్‌గాంధీ రిజర్వేషన్లు ఇచ్చారు. సోనియా గాంధీ 2013లో చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు ప్రవేశపెట్టారు. అంబానీ, ఆదానీలకు పోటీగా పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్‌ను రాష్ట్ర మహిళలు నిర్వహిస్తున్నారు. త్వరలోనే మహిళా శక్తి భవనాలు నిర్మిస్తామని అన్నారు.



8 వేల స్త్రీ శక్తి భవనాలు ఒకేసారి పూర్తిచేస్తామని అన్నారు. కార్పొరేట్ ఆఫీస్‌ల కంటే మిన్నగా స్త్రీ శక్తి భవనాలు ఉంటాయని వివరించారు. హైటెక్ సిటీ దగ్గర మహిళలకు రూ.1000 కోట్ల భూమి కేటాయించామని ప్రస్తావించారు. 106 స్టాల్స్‌తో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో మాల్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మారుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. దళారులు, దోపిడీదారులకు తమ ప్రభుత్వంలో చోటులేదని స్పష్టం చేశారు. 2034 వరకు ప్రజాప్రభుత్వం కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు అండగా ఉండే బాధ్యత తమదని తెలిపారు. ఎవరెన్నీ కుట్రలు చేసినా మహిళా సంఘాలను ఆదుకుంటున్నామని చెప్పుకొచ్చారు. రూ.60 వేల కోట్ల

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నేత గోలి పింగల్ రెడ్డి



అక్షరకలం బీబీనగర్

జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి ఘన స్వాగతం లభించింది. స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి డిప్యూటీ సీఎం కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## రైల్వే బాధితులకు న్యాయం చేస్తాం

**--ఎంపీ చామల, ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి హామీ**





అక్షరకలం బిబినగర్

బిబినగర్ మండల పరిధిలోని రైల్వే ప్రాజెక్టు భూసేకరణ వల్ల నష్టపోయిన బాధితులు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలను కలిశారు. బిబినగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బాధితులు ప్రజాప్రతినిధులను కలిసి తమకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వల్ల ఇళ్లు, ఉపాధి కోల్పోయిన పేదలకు ప్రభుత్వం తరఫున ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ప్లాట్లు కోల్పోయిన వారికి ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రం సమర్పించారు. బాధితులు పడుతున్న ఇబ్బందులపై స్పందించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. రైల్వే బాధితులకు పూర్తి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పన

అక్షరకలం బిబి నగర్

బిబినగర్ మండలం గూడూరు గ్రామ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా గ్రామ పంచాయతీ ఆవరణంలో శనివారం ఒక జాబ్ మేళా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఆదిత్య ఎంటర్ప్రైజెస్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివిన అభ్యర్థులకు ప్రముఖ ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలో ఉద్యోగాల కోసం ఈ మేళా చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ అలివేలు మంగ శ్రీనివాస్ మాట్లాడుతూ ?గ్రామంలో చదువుకున్న యువత ఖాళీగా ఉండకుండా, ఉద్యోగాలు చేస్తూ కుటుంబాలకు అండగా నిలవాలి. ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా స్థిరపడినప్పుడే కుటుంబాలు



బాగుంటాయి. మహిళా సర్పంచ్‌గా గ్రామంలో మహిళా సాధికారత, ఉపాధి కల్పన కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు బింగి సంజయ్, అంకర్ల శ్రీనివాస్, దొనకొండ శ్రీరాములు, తరుపునూరి అశ్విని బాలరాజ్ గౌడ్, బింగి లావణ్య రమేష్, మరియు గ్రామ యువతీ యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం తిరకాసు

**మరోమారు కేంద్రానికి లేఖ రాస్తా**

**8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్న కొనుగోలు**

**హమాలీల కొరత కూడా సేకరణలో అడ్డంకి**

**ధాన్యం సేకరణలో ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యతారహి విమర్శలు**

**మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయన్న ఎన్‌డీఎస్‌ఏ**

**మీడియా సమావేంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్,



తెలంగాణ రాష్ట్రంలోని వడ్లకు ఇతర రాష్టాల్లో డిమాండ్ లేదని పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందుకే ఈ వడ్లను కేంద్రం కొనుగోలు చేయడానికి సుముఖంగా లేదన్నారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో ఇష్ఠాగోష్టిగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో పండించిన 75 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాలని మరోసారి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ రాస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ప్రోక్యూర్‌మెంట్ వచ్చే అవకాశం ఉందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంకా పంట సాగవుతుందని చెప్పారు. ప్రతిపక్షాలు చెప్పేవన్నీ ఆబద్ధాలేనని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ కార్యాలయం నుంచి నేరుగా ఆన్‌లైన్‌లో రైతులు, మహిళా సంఘాల అకౌంట్‌లో నగదు వేస్తున్నామని చెప్పారు. మహిళ సంఘాలకు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి రూ.170 కోట్లు చెల్లించామని వివరించారు. 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్న కూడా కొనుగోలు చేశామని తెలిపారు. క్వింటాకు రూ.1000 నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత బాధ్యతగా కొనుగోలు చేయలేదని చెప్పారు. భవిషత్తులో పాడి ప్రోక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలని దేశంలో వివిధ రాష్టాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని వివరించారు. రాష్ట్రంలో హమాలీల సమస్య అధికంగా ఉందన్నారు.

తెలంగాణలో ప్రస్తుతం ఉన్న స్టోరేజ్ సరిపోవడం లేదన్నారు. బుధవారం మేడిగడ్డలో మూడు బ్యారేజీల టెస్టింగ్ పక్రియపై సమీక్ష చేస్తామని చెప్పారు. ఈ మూడు బ్యారేజిల్లో నీళ్లు నింపొద్దని ఇప్పటికే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని గుర్తు చేశారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయని ఎన్‌డీఎస్‌ఏ స్పష్టం చేసిందన్నారు. దేశంలోనే రికార్డ్ స్థాయిలో తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెంగాణలో ఎక్కువ ధాన్యం ఉత్పత్తి అయ్యిందని.. యాసంగిలో రికార్డ్ స్థాయిలో ధాన్యం కొన్నామని చెప్పారు. రబీ, ఖరీఫ్ సీజన్ కలిపి 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని.. ఇన్ని టన్నుల ధాన్యం సేకరణ దేశంలోనే రికార్డ్ అని తెలిపారు. వడ్ల కొనుగోళ్లకు సంబంధించి రూ.35,077 కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని.. రైతులకు ఇబ్బంది లేకుండా స్థానికంగా ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 52 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ టార్గెట్ పెట్టిందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 75 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించిందని తెలిపారు. తెలంగాణ పొరుగు రాష్ట్రం ఏపీలో 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే వరిలో 61 శాతం తెలంగాణలోనే అవుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ద్వారా మహిళా సంఘాలు, పీఏసీలను బలపరుస్తున్నామన్నారు. మహిళా సంఘాల ద్వారా 53 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేయించామని.. రూ.171 కోట్లు మహిళా సంఘాలకు ఇచ్చామన్నారు. పీఏసీల ద్వారా 90 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ ధాన్యం కొనుగోలుపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని దుష్ప్రచారం చేస్తున్నాయని ఫైర్ అయ్యారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కేరాఫ్ అడ్రస్ ప్రభుత్వ పాఠశాలలు....

**– విద్య రంగం లో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి....**

**– జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....**



**మెదక్/ కొల్చారం జూన్09(అక్షర కలం):-**

విద్య రంగం లో మెదక్ జిల్లా ను మొదటి స్థానంలో నిలపాలనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో గత సం పదవ తరగతిలో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ విద్యారంగంలో జిల్లా ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు.సమాజంలో వ్యక్తి నీ ఉన్నతమైన స్థాయిలో నిలపాలంటే విద్య ద్వారానే సాధ్యం అయితుందన్నారు.విద్యార్థులు ఐ.ఐ.ఐ.టి వైపే కాకుండా దేశంలో ఉన్నత విద్యా సంస్థలైన ఐఐటి లలో స్థానాన్ని పొందడానికి, ఎయిమ్స్ లాంటి ఉత్తమమైన వైద్య కళాశాలలో ప్రవేశాలు పొందడానికి ప్రయత్నించాలన్నారు.విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలు అధిరోహించి భవిష్యత్తులో మంచిస్తాయి లో ఉండాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 91 పాఠశాలలప్రధానోపాధ్యాయులకు, 560 ఆపై మార్కులు పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాన్ని, ఎగ్జిక్యూటివ్ ఫైల్ , డిక్షనరీ మరియు పెన్స్ ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, ఏ ఎం ఓ సుదర్శన మూర్తి, కరుణాకర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి రాజు , సహాయ గణాంక అధికారి నవీన్ , ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఎమ్మార్పీలు , విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 09:**

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన నిర్మాణాభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో రాంనగర్ ప్రాంతంలో చేపట్టిన పట్టణ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున మంజూరైన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో భాగంగా బెల్లంపల్లిలో చేపట్టిన పాఠశాల పనులను పరిశీలించారు. కన్నేపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్నందున అంటు వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న భోజనశాల, ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం నెన్నెల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్మన్ భాషా శిక్షణ ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు

**జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 09:**

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్, ఉపాధి శిక్షణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అందిస్తున్న జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ప్రకటనలో తెలిపారు. జూన్ 10వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల ఇల్లందు క్లబ్ లో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, జర్మనీ తో పాటు ఇతర యూరోపియన్ దేశాలలో ఉపాధి అవకాశాలను పొందేందుకు అవసరమైన భాషా నైపుణ్యాలను అభ్యర్థులకు అందించడం జరుగుతుందని, జర్మన్ భాషలో ప్రాథమిక, మధ్యస్థాయి పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలకు సన్నద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. విదేశీ ఉపాధి అవకాశాలపై ఆసక్తి కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఎఫ్ ఎల్ ఎన్ అమలులో ఎం ఈ ఓ లు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలదే కీలక పాత్ర.....- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్......

**మెదక్/ కొల్చారం జూన్09(అక్షర కలం):-**



మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ ఫలితాల మెరుగుదలకు (2026--27) విద్యా సంవత్సరానికి జిల్లా వార్షిక ప్రణాళికా వర్క్ షాప్ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ఏ. సి. జి .ఈ. కరుణాకర్, సీఎం ఓ రాజు, ఏ ఎస్ ఓ నవీన్ , మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల రిసోర్స్ పర్సన్స్, తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ మాట్లాడుతూ విద్యార్థులకు నిర్వహించిన బేస్ లైన్ అసెస్మెంట్ ఫలితాల ఆధారంగా విద్యార్థుల అభ్యసన సమార్థ్యాన్ని గుర్తించి రాబోయే డిసెంబర్ నాటికి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచాలని సూచించారు. అదే విధంగా మండల సమీక్ష సమావేశాల నిర్వహణ, కృత్రిమ మేధ ఆధారిత అభ్యసనాన్ని మెరుగుపర్చాలన్నారు. పాఠశాలలో విద్యార్థులు కనీస సామార్థ్యాలు సాధించేలా ఎంఈఓలు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలను ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు నిబంధనల మేరకు ఖచ్చితంగా తనిఖీ చేయాలని, ఉపాధ్యాయులు పాఠశాలల్లో పనితీరు, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహణ చేయాలన్నారు.



ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మకమైన విద్యను అందించాలని . అన్నారు.ప్రాథమిక విద్యాభివృద్ధికి ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరాసి (ఎఫ్ఎల్ఎన్) అత్యంత కీలకం. అని తెలిపారు. వార్షిక ఎఫ్ఎల్ఎన్ మూల్యాంకన ఫలితాలు, ఉపాధ్యాయుల అంచనా వివరాలు, జిల్లాలోని అభ్యాస ధోరణులను సమీక్షించి, రాబోయే విద్యా సంవత్సరానికి సబ్జెక్వారీ లక్ష్యాలను ఖరారు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల అభ్యాస పురోగతి పర్యవేక్షణ, స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల బలోపేతం, సహాయక పర్యవేక్షణ వ్యవస్థలు, సమీక్షా విధానాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. అలాగే పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్ సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు, చేపడుతున్నట్టు చెప్పారు.ఉపాధ్యాయులు, మెంటర్ల సామర్థ్యాభివృద్ధి, ప్రోత్సాహక వ్యవస్థలపై చర్చించడం జరిగింది అన్నారు. జిల్లా స్థాయి ప్రాధాన్యతలు, కాలపట్టికలు, బాధ్యతలు, జవాబుదారీతన వ్యవస్థలను ఖరారు చేస్తూ ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాల సాధనకు సంయుక్త కార్యాచరణ ప్రణాళికను ఆమోదించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి తో పాటు ఉపాధి అవకాశాల కల్పన దిశగా చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 09:**



విద్యావ్యవస్థలో ప్రణాళికబద్ధమైన మార్పుల ద్వారా విద్యార్థులకు విద్యా బోధన, వృత్తి విద్య కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా మాధ్యమిక విద్యాశాఖ అధికారి అంజయ్య తో కలిసి జూనియర్, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ప్రిన్సిపల్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, విద్యావ్యవస్థను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. టిజిడబ్ల్యుఐడిసి ఆధ్వర్యంలో జూనియర్, డిగ్రీ కళాశాలలలో చేపడుతున్న నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, కళాశాలలలో విద్యార్థుల హాజరు శాతం పెంపొందించేలా కృషి చేయాలని, నూతన అడ్మిషన్లు నమోదు చేయాలని తెలిపారు. కళాశాలలో అవసరమైన అధ్యాపకులు, సిబ్బంది నియామకం ఉత్తీర్ణత శాతం మెరుగుపరచాలని తెలిపారు. కళాశాలల నిర్వహణ తీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, నిర్ణీత గడువులోగా సిలబస్ పూర్తి చేయాలని, సరైన సమయానికి తరగతులు నిర్వహించాలని తెలిపారు. నూతన కోర్సులపై విద్యార్థులకు అవగాహన కల్పించడం, అడ్మిషన్లతో పాటు హాజరు శాతం పెంచే అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అధునాతన సాంకేతిక కోర్సులలో వృత్తివిద్య శిక్షణ అందించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎటిసిల ద్వారా ఉద్యోగం సంపాదించిన వారి వివరాలను విరివిగా ప్రచారం చేయడం ద్వారా అడ్మిషన్ల సంఖ్య పెంపొందించవచ్చని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం అమలు, 90 శాతం హాజరు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధ్యాపకులు నెలలో పూర్తి చేసిన సిలబస్ సంబంధిత రిజిస్టర్ నిర్వహణ, చాప్టర్ వారీగా స్లిప్ టెస్టుల నిర్వహణ, హాజరు శాతం సరిగా లేని విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు...

**మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఏదులాపురం మునిసిపల్ పరిధిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ కరుణగిరి నూతన శాఖ ప్రారంభం**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**



రైతులకు మరింత చేరువగా సహకార బ్యాంకింగ్ సేవలు అందనున్నాయని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలోని కరుణగిరిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) నూతన శాఖను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రైతులు, స్వయం సహాయక సంఘాలు, చిన్న వ్యాపారులు, సాధారణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో ఈ నూతన శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సహకార బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన ఆర్థిక సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.సహకార రంగం అభివృద్ధి చెందితే రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని, వ్యవసాయ రుణాలు, పొదుపు పథకాలు, ఇతర బ్యాంకింగ్ సేవలు ప్రజలకు సత్వరంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు వెల్లడించారు. డీసీసీబీ విస్తరణతో స్థానిక ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., సిపి సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ నవీన్, డీసీఓ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ దేవుడు' నరసింహా...!

**అక్షర కలం/ పినపాక.**



కరకగూడెం మండలంలో విద్యుత్ సమస్యలు తలెత్తితే ప్రజలకు ముందుగా గుర్తొచ్చే పేరు లైన్‌మెన్ జి. నరసింహ. మోతే ఫీడర్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆయన సేవా తపన, అంకితభావం, ప్రజల పట్ల ఉన్న బాధ్యతాభావం కారణంగా నేడు గ్రామస్తులందరి అభిమానాన్ని చూరగొంటున్నారు.విద్యుత్ శాఖలో సాధారణ ఉద్యోగిగా ఉన్నప్పటికీ, ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి పనిచేస్తున్న ఆయనను స్థానికులు ప్రేమగా "కరెంట్ దేవుడు" అని పిలుస్తున్నారు.కరెంట్ సరఫరాలో ఎలాంటి అంతరాయం వచ్చినా, అది పగలైనా, అర్ధరాత్రైనా, వర్షం కురుస్తున్న సమయమైనా సరే, నరసింహ స్పందించే తీరు ప్రజలను ఆశ్చర్యపరుస్తోంది.ఫోన్ కాల్ వచ్చిన కొద్ది నిమిషాల్లోనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు రంగంలోకి దిగిపోతాడు.చాలామంది ఉద్యోగులు విధి నిర్వహణను బాధ్యతగా భావిస్తే, నరసింహ మాత్రం ప్రజాసేవను తన కర్తవ్యంగా భావిస్తూ పనిచేస్తున్నారు.మోతే గ్రామానికి చెందిన పలువురు రైతులు, గ్రామస్తులు మాట్లాడుతూ, "రాత్రి రెండు గంటలైనా ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తారు. కరెంట్ వచ్చే వరకు అక్కడే ఉండి పని చేస్తారు. సమస్య పూర్తిగా పరిష్కారమైందా లేదా అని నిర్ధారించుకున్న తర్వాతే వెళ్తారు.ఇలాంటి ఉద్యోగులు చాలా అరుదు" అని ప్రశంసిస్తు న్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, ఫీడర్ లైన్ల మధ్యే ఆయన జీవితం సాగుతోంది. మండే ఎండలోనూ, కుండపోత వర్షంలోనూ, చీకటి రాత్రుల్లోనూ ప్రాణాలను సైతం పణంగా పెట్టి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం కష్టపడు తుంటారు. పండుగలు, సెలవులు, కుటుంబ కార్యక్రమాలు అన్నీ పక్కనపెట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడటమే ఆయన లక్ష్యంగా పనిచేస్తున్నారు. "జీతం కోసం కాదు.. జనం కోసం పనిచేస్తా" అనే ఆయన మాటలు ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబి స్తాయి. "ఒక రోగి ఇంట్లో కరెంట్ లేక ఇబ్బంది పడుతున్నాడని తెలిసినా, రైతు మోటార్ ఆగిపోయిందని తెలిసినా నాకు నిద్ర పట్టదు. ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండటంనా బాధ్యత" అని ఆయన వినయంగా చెబుతారు. ప్రజల ఆశీర్వాదమే తనకు పెద్ద బహుమతి అని చెప్పే ఆయన మాటలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటాయి.ఒకప్పుడు విద్యుత్ కార్యాలయానికి వెళ్లాలంటే ప్రజలు భయపడేవారు. కానీ ఇప్పుడు "నరసింహ సార్ ఉన్నారు కదా" అనే నమ్మకం, ధైర్యం ప్రజల్లో కనిపిస్తోంది. చిన్నారులు సైతం ఆయన్ను ప్రేమగా "కరెంట్ మామ" అని పిలవడం ఆయనకు ప్రజల్లో ఉన్న ఆదరణకు నిదర్శనం.ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల విశ్వాసం నిలబెట్టేది ఇలాంటి క్షేత్రస్థాయి ఉద్యోగులే.తమ విధులను నిజాయితీగా, నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తమవిగా భావించే జి.నరసింహ వంటి ఉద్యోగులు ఉండటం విద్యుత్ శాఖకు గర్వకారణం.మోతే ఫీడర్ పరిధి ప్రజల తరపున విద్యుత్ శాఖలోని ఈ నిజమైన సేవకుడికి హృదయపూర్వక అభినందనలు, సెల్యూట్. మంచి పనిని మెచ్చుకో వడం సమాజం బాధ్యత. నరసింహ వంటి సేవామూర్తులు ఉన్నంతకాలం కరకగూడెం ప్రజలకు విద్యుత్ కష్టాలు దరిచేరవని గ్రామస్తులు గర్వంగా చెబుతున్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955